తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
గురువారం 05 డిసెంబర్ 2024
పేజీలు-22

# హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



- హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే, మంత్రిగా అవకాశం
- అందుబాటులో ఉంటా, హుస్నాబాద్ ను అభివృద్ధి చేస్తా
- ప్రాంత ప్రజల సమస్యలపై ప్రత్యేక విభాగం ఏర్పాటు
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి
- రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కారం
- పారిశ్రామిక కారిడాకు చౌటపల్లి గ్రామస్తులు సహకరించాలి
- త్వరలోనే టూరిజం స్పాట్ గా హుస్నాబాద్ అభివృద్ధి
- గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తాం
- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విప్లవాత్మక నిర్ణయాలు
- దేశ చరిత్రలోనే 2 లక్షల రైతు రుణమాఫీ కాంగ్రెస్ ఘనతే
- చారిత్రాత్మక ఎల్లమ్మ ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు

**హుస్నాబాద్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా దేవాదాయ ఆధ్వర్యంలో బుధవారం - మిగతా2లో

# ప్రపంచంలో మేటి ఐటీ

- జాక్ పాట్ కొట్టిన రేవంత్ ప్రభుత్వం
- తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం
- హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు.
- ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది
- డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు
- 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది



**హైదరాబాద్**

తెలంగాణలో భారీ పెట్టుబడులకు గూగుల్ కంపెనీ సిద్ధమైంది. అందులోభాగంగా తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం చేసుకుంది. దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ) రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ఆ కంపెనీ ముందుకు వచ్చింది. బుధవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ సారథ్యంలో కంపెనీ ప్రతినిధి బృందం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా గూగుల్ ప్రతినిధి బృందంతో వారు కీలక అంశాలను చర్చించారు. అనంతరం ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో మరోసారి హైదరాబాద్ మహానగరం ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ - మిగతా3లో

# ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



- ఆరుగ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- రైతు రుణమాఫీ పచ్చి అబద్ధం
- నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు విజయపాల్ రెడ్డి

# బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దమ్మన కాండను అరికట్టాలి

- ఇస్కాన్ సంస్థ బంగ్లాదేశ్ అధినేత చిన్మయి కృష్ణా దాస్ ను వెంటనే విడుదల చేయాలి
- హిందువుల జోలికి వస్తే పతనము తప్పదు
- వెంటనే ఈ విషయంపై జోక్యం కలుగ జేసుకోవాలి
- హిందూ ఐక్యవేదిక సంగారెడ్డి



**సంగారెడ్డి , డిసెంబర్ 4 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దమ్మన కాండను అరికట్టాలని, మత చాందసవాదులు, జిహాదీ గ్రూపులు దుర్మార్గపు దాడులతో హిందువులను చిత్రాతి చిత్రంగా హింసిస్తున్నారని, దానిలోని భాగంగానే ప్రపంచంలో ఒక పెద్ద సంస్థ ఇస్కాన్ సంస్థ బంగ్లాదేశ్ అధినేత చిన్మయి కృష్ణా దాస్ ను బంధించారని, ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి - మిగతా2లో

# హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బందులూ రావద్దని ప్రజా సంక్షేమంలో లోటు లేకుండా చూడాలని ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో ఉద్యోగ అవకాశాలతో బాగుండాలని హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేసి అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాసన సభ ఎన్నికలు జరిగి ఫలితాలు వచ్చి సంవత్సరం పూర్తి అయిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు జరుగుతున్నాయన్నారు. నేటి నుండి నుండి 9 వ తేది వరకు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తూ ప్రజా సంక్షేమం ప్రకృతి పాడి పంటలతో, ఉద్యోగ అవకాశాలు రాష్ట్ర ప్రజలకు అంత మంచిగా ఉండాలని అన్ని దేవాలయాలు, చర్చిలు, గురుద్వారాలో ప్రార్థనలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ లో ప్రజాస్వామిక పరిపాలన మంచిగా ఉండాలని హుస్నాబాద్ చారిత్రాత్మక ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేయడం జరిగిందన్నారు. హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అయి మంత్రిగా అవకాశం వచ్చిందన్నారు. అందరికీ అందుబాటులో ఉంటా మంచి పేరు తీసుకొస్తాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా పార్టీ కార్యక్రమాలు, మంత్రిగా నా శాఖ విధి నిర్వహణలో మాత్రమే నిమగ్నం అయి ఉన్నాం అని ప్రజలను కలవడంలో ఇబ్బందులు వచ్చిన అర్థం చేసుకుంటున్నారని అన్నారు. కార్యాలయంలో ప్రత్యేక నెంబర్ వాట్సాప్ ఉంటుందన్నారు. ప్రత్యేక అపాయింట్మెంట్ కోసం హుస్నాబాద్ ప్రజల సమస్యలపై అక్కడ ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు. డిసెంబర్ 7వ తేది మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు ప్రతి మండలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమంపై మండల నేతలు ప్రెస్ మీట్ లు నిర్వహిస్తారన్నారు. ఆరోగ్య శ్రీ, మహిళలు ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ లబ్దిదారుల తదితర పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. మూడు మార్కెట్ కమిటీలకు కొత్త పాలక వర్గాలు ఏర్పాటు చేసుకున్నాం, 4 దేవాలయాలకు కమిటీ లు ఇంకా రావాల్సి ఉందన్నారు. పని చేసే వారికి పదవులు వస్తాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారు సిద్ధంగా ఉండాలని అన్నారు. మాకు ఎన్నికల్లో సహకరించిన సీపీఐ కి ధన్యవాదాలు తెలిపారు. మీ సమస్యలు ఏమున్నా నా దృష్టికి తీసుకురండి, ప్రజా సమస్యలు ఏమున్నా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తం అన్నారు. చౌటపల్లి గ్రామస్తులకు బలవంతం చేయడం లేదని పారిశ్రామిక కారిడార్ కు సహకరించాలి వారికి ఎక్కడ అన్యాయం చేయం అని హామీ ఇచ్చారు. టూరిజం పరంగా మహా సముద్రం గండి, ఎల్లమ్మ, చెరువు సర్వాయి పాపన్న కోట, సింగరాయ జాతర లను అభివృద్ధి చేస్తం అన్నారు. నియోజకవర్గంలో ఉన్న 160 గ్రామాల్లో ఎంత భూమి ఉంది ఎంత నీటి పారుదల జరుగుతుంది అనే డిటైల్స్ ఉన్నాయన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు అందిస్తాం అన్నారు. కోహెడ మండలం బస్వపూర్, మొరేటి పల్లి గ్రామాలకు రంగనాయక సాగర్ నుండి సాగు నీరు అందుతుందని కొంత భూసేకరణ ఇబ్బందులు ఉన్నాయన్నారు. సైదాపూర్ కెనాల్ 3 కింద 230 కోట్లు కేటాయిస్తే పూర్తవుతుందన్నారు. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి కి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తాయని గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టు లను పూర్తి చేసి ఎడమ కుడి కాలువల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం భూసేకరణ జరుగుతుంది అందరూ సహకరిస్తున్నారన్నారు. ఎత్తయిన ప్రాంతం కాలువల నిర్మాణానికి అందరూ సహకరిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని రాష్ట్రంలో 115 కోట్ల మంది మహిళలు ఇప్పటికీ ఉచితంగా ప్రయాణం చేశారని, ఉచిత విద్యుత్, 500 గ్యాస్ ఇస్తున్నాం, డైట్ కాస్మొటిక్ చార్జీలు 40 శాతం పెంచాం, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, 2 లక్షల రూపాయల లోపు రుణమాఫీ పూర్తయిందని ఇంకా ఎవరికైనా కాకపోతే సమాచారం ఇవ్వాలని అన్నారు. 2 లక్షల రూపాయల పైన ఉన్నవారికి షెడ్యూల్ విడుదల అవుతుందని పైన ఉన్న డబ్బులు చెల్లిస్తే ఆధి మాఫీ అవుతుందన్నారు. దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేస్తున్నాం అన్నారు. ఆర్థిక విధ్వంసం జరిగింది కొన్ని పథకాలు జాప్యం జరిగిందన్నారు. 10 ఏళ్లు అధికారంలో అన్న వారు ఇచ్చిన హామీలు ఎంటి ఎన్ని అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్ ప్రజలకు ధన్యవాదాలు నన్ను ఎమ్మెల్యే గా గెలిపించిన మీ అందరికీ అండగా ఉంటా అన్నారు. ఇప్పటికీ దాదాపు వెయ్యి కోట్లకు పైగా నిధులు హుస్నాబాద్ లో వివిధ పనుల అభివృద్ధికి విడుదల అయ్యాయన్నారు. ప్రకృతి పరంగా ప్రమాద ఘంటిక మోగితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రభుత్వం అప్రమత్తంగా ఉందన్నారు. భూకంపం చిన్నగా వచ్చిందని సమాచారం వస్తుందని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేవు ఎక్కడ అతి ప్రాణ నష్టాలు జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దమ్మన కాండను అరికట్టాలి

-మొదటిపేజీ తరువాయి






కలుగజేసుకొని బంగ్లాదేశ్ లో శాంతి భద్రత నెలకొల్పి ఆయనను వెంటనే విడుదల చేయాలని హిందూ ఐక్యవేదిక డిమాండ్ చేసింది. బుధవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంగారెడ్డి ఐబి నుండి కాషాయపు జెండాలతో కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి జైశ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు . ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ హిందూమతము సనాతనమైనదని ఈ మతము జోలికి వస్తే ఎంతటి వారికైనా జోలికి వస్తే పతనము తప్పదని హెచ్చరించారు.

బంగ్లాదేశ్ లో గత ఆరు నెలలుగా కొన్ని లక్షల మందికి భోజనాలను పెడుతూ, కుల మత భేదము లేకుండా ఆహారాన్ని అందజేసిన బంగ్లాదేశ్ ఇస్కాన్ సంస్థ చైర్మన్ చిన్మయి కృష్ణ దాస్ ను ఈ మత చాందసవాదులు అరెస్టు చేసి జైల్లో పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అన్నం పెట్టిన చేతిని నరికే దుర్మార్గులని, తల్లిపాలను తాగి తల్లి రొమ్మును కోసే నైజం కలిగిన ఈ దుర్మార్గులకు బంగ్లాదేశ్లో సరియైన గుణపాఠం చెప్పాలన్నారు.

గత నాలుగు నెలల నుండి బంగ్లాదేశ్ లో అక్కడ మైనార్టీలుగా ఉన్న హిందువులపై దాడులు జరుపుతున్నారని , హిందువుల వ్యాపారాలపై లోటీలు , మహిళలపై అత్యాచారాలు , హత్యలు , దేవాలయాల విధ్వంసం, ఇంకా హిందువులపై గోరాతి ఘోరమైన విధ్వంసం సృష్టిస్తున్న జిహాదీ గ్రూపులకు సరియైన గుణపాఠం చెప్పాలని వారు డిమాండ్ చేశారు . ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి వెంటనే జోక్యం చేసుకొని హిందువులకు న్యాయం చేకూర్చాలని లేనిపక్షంలో హిందువులంతా ఏకమై ఆ మత చాందసవాదులకు , జిల్లా ది గ్రూపుకు సరైన గుణపాఠం చెబుతారన్నారు. హిందూమతం అన్ని మతాలను కూడా ఆదరిస్తుందని కానీ ఈ మతంలో సదార్తన ధర్మం కూడి ఉండడం గర్వకారణం అన్నారు. రాముడు, కృష్ణుడు జన్మించిన భారతదేశం ఒకప్పుడు హిందూ దేశంగా ఉంటూ అఖండ భారత దేశం గా ఉండేది అన్నారు. భారతదేశం నుండి విడిపోయిన దేశాలు పాకిస్తాన్ , బంగ్లాదేశ్ , ఇరాన్ , ఇరాక్ లతో పాటు చాలా దేశాలు ఒకప్పుడు భారతదేశంలో ఉండేవని , ఇప్పుడు భారతదేశంలోని ఒక్కొక్కటిగా విడిపోయి స్వతంత్ర దేశాలుగా ఉన్నాయన్నారు . బంగ్లాదేశ్లో మైనార్టీలుగా ఉన్న హిందువులపై దాడులు చేస్తే భారతీయులు సహిస్తూ ఊరుకోరని వారికి నిరసన తెలుపుతూ శాంతియుతంగా జరిపిన ఈ ర్యాలీని అర్థం చేసుకొని కుహనా మత ఛాందసవాదులు, జిహాది గ్రూపులు వారు దాడులను ప్రేమించుకోవాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో వారికి సరైన గుణపాఠం చెప్పవలసి వస్తుందని వారు హెచ్చరించారు. అనంతరం సంగారెడ్డి హిందూ ఐక్యవేదిక నాయకులు, సాదు సంతులు కలెక్టరేట్ కార్యాలయంలోని డిఆర్ఓ ను పద్మజారాణిని కలిసి వినతి పత్రాన్ని అందజేస్తూ డిఆర్ఓకు అన్ని విషయాలను వివరించారు. అన్ని వివరాలను విన్న డిఆర్ఓ సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ శ్రీ దత్తగిరి మహారాజ్ బర్దిపూర్ పీఠాధిపతులు శ్రీ శ్రీ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ , తంగడపల్లి మహారాజ్ శ్రీ శ్రీ శివ యోగి మహారాజ్, ధనసిరి వీరేశ్వర స్వామి మహారాజ్, దుద్యాల శివ శివాజీ మహారాజ్, శ్రీ వైకుంఠాపురం వెంకటేశ్వర స్వామి ప్రధాన అర్చకులు శ్రీ వరదాచార్యులు , బిజెపి మరియు పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు, రాజేశ్వర దేశ్పాండే , మల్లికార్జున్ పాటిల్ , సంతోష్ కుమార్ పట్టణ నాయకులు, వివిధ సంఘాల కుల నాయకులు , వివిధ సంస్థల నాయకులు అందరు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## మందుల కొరత లేకుండా చూసుకోవాలి

**- డిఎంహెచ్ఓ వెంకటరమణ**



**ధారూర్ డిసెంబర్ 04(ప్రజా జ్యోతి)**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని వికారాబాద్ డిఎంహెచ్ఓ వెంకటరమణ సూచించారు. మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం నాడు సందర్శించారు.ఆరోగ్య కేంద్రంలో మందుల స్టాక్ ల్యాబ్ టెస్టుల గురించి ప్రజలకు అందించే ఓపి సేవలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం హాస్పిటల్ లో ఉన్న ల్యాబ్ ను పరిశీలించారు. ప్రజలకు వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నిరోష,డాక్టర్ మాధవిలత, డాక్టర్ శివ శంకర్, సిహెచ్ఓ అలీ, జంగయ్య, ఉమా, ఫార్మసిస్ట్ వెంకటేష్, శివాని, యాదయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడుబడ్డ బావిగుంత ను మూసివేయాలి

**- జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జయసుధ**



**ధారూర్ డిసెంబర్ 04(ప్రజా జ్యోతి)**

ఇండ్ల మధ్యలో పాడుబడ్డ బావిగుంతను వెంటనే మూసివేయాలని జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జయసుధ సూచించారు.మండల పరిధిలోని మోమిన్ కలాన్ గ్రామాన్ని బుధవారం నాడు సందర్శించారు.గ్రామస్తులు పాడుబడ్డ బావి గుంత ను మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా గ్రామాన్ని సందర్శించి సంబంధిత అధికారులకు వెంటనే గుంత ను మూసి వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న నేషనల్ లోక్ అదాలత్

**- ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ జె,ప్రవీణ్ కుమార్,**

**ధారూర్ డిసెంబర్ 04(ప్రజా జ్యోతి)**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాగసముందర్ బ్రాంచ్ లో పాత మొండి బకాయిలు ఉన్న ఖాతాదారులు సెటిల్ చేసుకోవడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సువర్ణ అవకాశం కల్పించిందని ఖాతాదారులు బ్రాంచ్ ని సాంప్రదించి సెటిల్ చేసుకోవాలని ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని నాగసముందర్ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ జె, ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# స్టేట్ లెవెల్ వాలిబాల్ టోర్నమెంట్ కు సెలెక్ట్ అయిన విద్యార్థిని అభినందించిన డిఐఈఓ హృదయ రాజ్

**గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 04:**

జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న ఉజైఫా,అనే విద్యార్థి తెలంగాణ రాష్ట్రం వాల్ బాల్ కు సెలెక్ట్ కావటం జరిగింది.ఈ క్రీడకారుడు ఈ నెల 6,7 వ తేదిలలో గుడుమాల్ గ్రామం, నారాయణపేట జిల్లాలో జరిగే స్టేట్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ అండర్ 19 పోటీలలో పాల్గోన సున్నాడు. ఉజైఫా ఎంపిక పట్ల డీ ఐఈఓ హృదయరాజ్ క్రీడాకారుణ్ణి శాలువాతో సత్కరించి, అలాగే కళాశాల యాజమాన్యంకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కలశాల కారెస్పాండెంట్ డా.మహేందర్, కళాశాల ప్రిన్సిపాల్ బి. విజయలక్ష్మి , వాలి బాల్ కోచ్ టీ.శ్రీనివాస్ మరియు కళాశాల అధ్యాపక బృందం కె కె రెడ్డి.సిద్దార్థ్ తధితరులు పాల్గొన్నారు.



# సీఎం కప్పును విజయవంతం చేయాలి...

**కొడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 4**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడ ప్రాథమిక సంస్థ వారి ఆదేశాల మేరకు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్ 2024 నిర్వహిస్తుందని. జిల్లా కలెక్టర్, డిఎస్డిఓ ఆదేశాల మేరకు సీఎం కప్ ను మండల స్థాయిలో క్రీడా పోటీలు విజయవంతం చేయాలని కౌడిపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని పిడి, పిఈటిలతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ..పంచాయతీ స్థాయిలో 7వ తేదీన క్రీడలు నిర్వహించాలని, మండల మండల స్థాయి 10 తేదీ న క్రీడలు తునికి ఎంజెపి స్కూల్ లో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, అథ్లెటిక్స్ నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ ఆంజనేయులు, ఎంఈఓ బాల్ రాజు, ఎస్సై రంజిత్ రెడ్డి, ఆర్ఐ శ్రీహరి, పీడీలు పూర్ణచంద్, శేఖర్, పిఈటిలు కృష్ణ గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ వీర్యంతో పశు సంపద పెంచుదాం...

**- కార్య నిర్వహణ అధికారి డా"రాంజీ**

**సిర్గాపూర్ డిసెంబర్ 04(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో బుధవారం ఉమ్మడి జిల్లా పశుఘణాభి వృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డా" రాంజీ మాట్లాడుతూ....మారుతున్న కాలానికి అనుగుణంగా మానవ మనుగడ కోసం నాణ్యమైన పాడి సంపద ఉండాలంటే పునరుత్పత్తికి యోగ్యమైనా పాడి సంపద ఉండాలని జిల్లా పశు ఘణాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారం కడపల్ గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిభిరంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన రైతులతో మాట్లాడుతూ...ప్రస్తుత కాలంలో ఏ ఆధునిక యంత్రంగం రావడం కూలీల కొరత ఉండడం వలన రైతులు కోడెలను పోషించిన కాడి ఎద్దులను చేస్తలేరు..పాడి పశు వులు పోసిస్తున్నప్పటికి వాటి ద్వారా మగ దూడలు పుడితే వాటిని అమ్మి వేస్తున్నారు. అందుకోసం నూతనంగా లింగనిర్ధారణ వీర్యంతో ఆడ దూడలు పుట్టేలా ప్రభుత్వం పశు సంపద పెంచాలనే ఉద్దేశంతో లింగనిర్ధారణ వీర్యం అందు బాటు లోకి తెచ్చింది. దీని ద్వారా ఆడ దూడలు జన్మిస్తాయనిఅన్నారు. పశుపోషణ ఎంత ముఖ్యమో, రోగాలు రాకుండ చుడడం అంతే ముఖ్యం అన్నారు. ఈ శిభిరంలో సిర్గాపూర్ మండల పశువైద్యురాలు డా" జెసి క్రాంతి పశువులకు గర్భస్త పరీక్షలు. సాధారణ చికత్సలు చేసి తగిన మందులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో స్థానిక గోపాల మిత్ర సిఎచ్ మల్లేశం ద్వారా చేపట్టిన కృత్రిమ గర్భాదారణ ద్వారా జన్మించిన మేలు జాతి దూడలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 76 పశువులకు సాధారణ చికిత్సలు, 18 పశువులకు గర్భస్త పరీక్షలు, 5 పశువులకు గర్భాదారణ టీకాలు, 68 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి, గోపాల మిత్రలు మల్లేశం, నారాయణ, సాయిలు, సంతోష్, గ్రామ పెద్దలు, పాడి రైతులు పాల్గొన్నారు.



# గొర్రెలకు మేకలలో (నల్లమబ్బు వ్యాధి) నివారణకు పి పీ ఆర్ టి కాలు తప్పనిసరి

**-జిల్లా పశు వైద్యశాల అధికారి వెంకటయ్య**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 4**



గొర్రెలకు మేకలలో(నల్లమబ్బు వ్యాధి) నివారణకు పి.పి. ఆర్. టీకాలు తప్పనిసరి అని జిల్లా ఇన్చార్జ్ పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య తెలిపారు బుధవారం మండల కేంద్రంలోని పశువైద్యశాలను జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ పెంటయ్య తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా హాస్పటల్లో పేషెంట్ రిజిస్టర్, గాలికుంట వ్యాధి నివారణ రిజిస్టర్ తో పాటు పలు రికార్డులను పరిశీలించారు అనంతరం నల్లమబ్బు వ్యాధి నివారణకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాధి సోకిన జీవాలు ప్రుర్రు పోస్తూ అధిక జ్వరంతో బాధపడుతూ నిరసించిపోతాయని అన్నారు కావున జీవాల పెంపకదారులు తప్పకుండా తమ గొర్రెలకు మేకలకు పి.పి.ఆర్ వ్యాక్సిన్ తప్పకుండా ఇప్పించాలని కోరారు కార్యక్రమంలో ఎల్ ఎస్ ఓ వీరారెడ్డి వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య సిబ్బంది సుజాత జీవల పెంపకదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-ఆరుగ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
-రైతు రుణమాఫీ పచ్చి అబద్ధం
-నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు విజయపాల్ రెడ్డి



**నారాయణఖేడ్:**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గారంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ప్రజలకు నట్టేట ముచ్చిందని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు విజయ్ పాల్ రెడ్డి ఆరోపించారు. మండలంలోని రాజీవ్ గాంధీ కూడలి వద్ద ఆరు అబద్దాలు 66 మోసాలు ధర్నా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, అనంతరం మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి కొంతమందికి రుణమాఫీ అయిందని పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని ప్రభుత్వం మాత్రం గొప్పలు చెప్పుకుంటుందని వారు అన్నారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే కుట్రలు కుతంత్రాలు పచ్చి అబద్ధాలు మోసాలకు నిలయమని వారు ధ్వజమెత్తారు, గత ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ఒక్క సంవత్సరమైనా కనీసం హామీలు నెరవేర్చ కుండా, విజయోత్సవ ర్యాలీ చేయడం శోచనీయమని అన్నారు. యూవ వికాసం కింద విద్యార్థులకు స్కాలర్షిప్, మహిళలకు పెన్షన్ 4000, మహాలక్ష్మి పథకం కింద రేషన్ కార్డు ఉన్నవారికి రూపాయలు 2500 ఇస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నిలదీయాలని అన్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని, ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజలను కోరారు. ఈ కార్య క్రమంలో బిజెపి అధికార ప్రతినిధి సంగప్ప, డాక్టర్ రవి కుమార్ గౌడ్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రజనీ కాంత్, రామకృష్ణ సాయిరాం నగేష్ యాదవ్ మారుతి రెడ్డి అరుణ్ రాజ్ నగేష్ సిద్దయ్య స్వామి, వివిధ మండల నాయకులు, బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మా ఇంటి మహాలక్ష్మి కానుక అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్

**రాయపోల్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

మా ఇంటి మహాలక్ష్మి కత్తి కార్తికఅక్క శ్రీమంతం కానుక కార్యక్రమంలో భాగంగా టీమ్ కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ బుధవారం అక్బర్ పేట్ భూంపల్లి మండలం పరిధిలోని నగరం గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం ఏర్పాటు చేశారు అనుపాటి రుచిత, దుంపలపల్లి భావన, దుంపలపల్లి నాగలక్ష్మి, ఎలకపల్లి భవాని గర్భిణి స్త్రీలకుచీర సార్లతో న్యూట్రిషన్ కిట్ గర్భిణీ స్త్రీలకు ఈ న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని అలాగే తల్లికి ప్రసవ సమయంలో బలంగా ఉండాలని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలని పండింటి బిడ్డ క్షేమంగా ప్రసవించాలని ఈ కార్యక్రమం ఒక గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ సిద్దిరాములు, గ్రామ అధ్యక్షులు తిరుపతి గౌడ్, సాయ గౌడ్, మహేందర్ గౌడ్, దుబ్బరాజం, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సీమంతాలు

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**



సిద్దిపేట జిల్లా అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో 32 మంది గర్భిణీలకు బుధవారం ఘనంగా సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిద్దిపేట జిల్లా డి డబ్ల్యు ఓ శారద, చేర్యాల ప్రాజెక్టు సిడిపిఓ రమాదేవి, జిల్లా క్లబ్బు గవర్నర్ బాలచందర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళ జీవితం ఎన్నో బంధాలతో ముడిపడి ఉంటుందని, గర్భిణీలు పిల్లలకు జన్మనిచ్చినప్పుడు వారితో పాటు పిల్లలు కూడా ఆరోగ్య వంతంగా పుట్టాలని కోరుకుంటారని, అలాగే వారు ఉన్నత స్థాయికి ఎదిగి నప్పుడే తల్లికి ఆనందం కలుగుతుందని అన్నారు. గర్భిణీల జీవితంలో సీమంత కార్యక్రమం ఎంతో ముఖ్యమైనదని, ప్రతి గర్భిణీ అంగన్వాడీలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సౌత్ మల్టిపుల్ జాయింట్ పి ఆర్ ఓ సోమ వనజ, ఐసీసీ కమిటీ మెంబర్ బెజుగామ ఆత్మ రాములు, తాజా మాజా సర్పంచ్ గజ్వేల్ రజిత కరుణాకర్ రెడ్డి అంగన్వాడి టీచర్లు పి రజిత సిహెచ్ అండాల్, ముత్యాలు, పద్మ, స్వప్న బందారం, అంకిరెడ్డిపల్లి తిమ్మాయిపల్లి, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన గర్భిణీలు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ రాంరెడ్డి



**జహీరాబాద్, డిసెంబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )**

మండల పరిధిలోని అల్గోల్ మైనార్టీ గురుకుల పాఠశాలను రెవెన్యూ డివిజనల్ అధికారి రాంరెడ్డి బుధవారం మధ్యాహ్న సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ అధికారికి విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థుల ఆహారం అందించే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహం అధికారులకు ఆదేశాలు జారి చేశారు. వెంటా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బిక్షపతి, తహసీల్దార్ రవీందర్, ఎం ఈఓ ఎం.బస్వరాజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వసంత తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించడం అందరి బాధ్యత

– పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్




**దోమ డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :**

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా దోమ మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని నర్సరీలో ఫారెస్ట్ రేంజ్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకై అవగాహన సదస్సు కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు మొక్కలు, అడవుల యొక్క ప్రాధాన్యతను వివరించి, పర్యావరణాన్ని రక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుకునూరు పల్లి పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక / కుకునూరు పల్లి :**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కుకునూరు పల్లి ఉన్నత పాఠశాల లో మంగళ వారం నిర్వహి ంచారు. ఎంఈఓ బి సత్తయ్య ఆధ్వర్యంలో పలు కార్య క్రమాలు జరిగాయి. దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏ ఎం ఓ భాస్కర్, ఎంఈఓ సత్తయ్య తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ అవిటితనం అనేది లోపం కాదని వారిని చిన్నచూపు చూడడం తగదన్నారు. వారు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ టీచర్ ప్రశాంత్, ప్రియాంక చోప్రా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేద కుటుంబాలకు భరోసా



రాయపోల్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి.

నిరుపేద కుటుంబాలకు ఆపద కాలంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని దౌల్తాబాద్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని రెండు ఇందుప్రియల్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన తిప్పగౌని మహేశ్వరి 11,500 వేల రూపాయలు, అదేవిధంగా ఇందుప్రియల్ గ్రామానికి చెందిన హనుమాల్ల కాడి కాశికి 22,500 రూపాయలను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ బిజెపి ఉపాధ్యక్షులు స్వామి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సత్యం గౌడ్, బూత్ అధ్యక్షులు రమేష్, కరుణాకర్ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మార్కెట్ కమిటీ ఎన్నిక

**-చైర్మన్‌గా.. బోయిని నిర్మల జయరాజు బాధ్యతలు స్వీకరణ**



కోహెడ డిసెంబర్.04 (ప్రజా జ్యోతి)

కోహెడ మండల మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ బోయిని నిర్మల జయరాజు, వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదవీ బాధ్యతలు, చేపట్టిన అనంతరం, మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతు సమస్యలను, ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చించి, పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మార్కెట్ అభివృద్ధికి రైతులు, పాలకవర్గం, ప్రజా ప్రతినిధులు అన్ని విధాలుగా సహకరించాలని నిర్మల కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మహ్మద్ అంకుస్, మౌటం విజయ, దూలం శ్రీనివాస్, చామంతుల శ్రీధర్, బిజుగ యాదగిరి, సుంకరి సారయ్య, పులి రాజు, చేపూరి శ్రీశైలం, గాదామ రాజేందర్, నాగరాజు జిల్లా మార్కెటింగ్ అధికారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, సోషల్ మీడియా అబ్దుల్ రఫీ, ఆవుల మహేందర్ ఉన్నారు.

## బొంపల్లి పాఠశాల విధ్యార్థులకు న్యాస్ పరీక్ష నిర్వాహణ

దోమ డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :

భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకొనుటకు నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే (న్యాస్ ఎగ్జామ్) 2024 కు దోమ మండలం లోని బొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపిక కావడం జరిగింది.కావున బుధవారం నాడు బొంపల్లి పాఠశాలలో ని 9వ తరగతి విద్యార్థులకు న్యాస్ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షల వలన జిల్లా మరియు రాష్ట్రం విద్యా అభివృద్ధి ఏ స్థాయి లో ఉందో అని అంచనా వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో అబ్సర్వర్ సాహెద బేగం, ఫీల్డ్ ఇన్వెస్టి గేటర్ సుజాత, ఎంఈఓ వెంకట్, సీఆర్పి వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య ముద్దుబిడ్డ రోశయ్య మార్గదర్శకత్వంలో నడవాలి

**-రాజకీయాలలో ఎదగాలనుకునే యువతకు రోశయ్య ఆదర్శం**
**-రాజకీయాలలో విశిష్టమైన వ్యక్తిత్వం రోశయ్యది**
**-3వ వర్ధంతి సందర్భంగా రోశయ్యకు ఘన నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్**




హుస్నాబాద్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి):

ఆర్యవైశ్య ముద్దుబిడ్డ రోశయ్య మార్గదర్శకత్వంలో నేటి యువత, నాయకులు నడవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోశయ్య ది రాజకీయాల్లో విశిష్టమైన వ్యక్తిత్వం అని ఎవరైనా రాజకీయాల్లో ఎదగాలని అనుకుంటే రోశయ్య ఆదర్శం అన్నారు. ప్రతిపక్షాన్ని మాటల తూటాలు పేల్చడంలో కొట్టకనే కొట్టినట్టు మాట్లాడేవారన్నారు. వైఎస్ఆర్ అకాల మరణం తరువాత అందరి ఆమోదయోగ్యం తో ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్ఎస్యుఐ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రోశయ్య పీసీసీ గా పదవీ చేశారన్నారు. మా రాజకీయ గురువు చొక్కరవు తో రోశయ్య ఇతరులతో గంటలు గంటలు చర్చించే వారన్నారు. విగ్రహాలు వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ లో వారిని స్ఫూర్తిని తీసుకునే విధంగా ఉండాలని పెట్టుకుంటాం అన్నారు. మేధావులు దూరదృష్టితో ఆలోచనలు చేయడంలో నిష్ణాతులు రోశయ్య అన్నారు. 18 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని ఆర్థిక సంస్కరణలు ఆయన బడ్జెట్ పెడితే లోటు బడ్జెట్ లేకుండ ఉంటుందని తెలిపారు. హుస్నాబాద్ లో వైష్య భవనం , వైశ్య కళ్యాణ మండపానికి గతంలో రోశయ్య ఇక్కడికి వచ్చారన్నారు. రోశయ్య లాగ శ్రమపడే విధానం, సమయ స్ఫూర్తి, ఆర్థిక పరిపుష్టి ఉంటే జీవితంలో ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ , కౌన్సిలర్లు, ఆర్డీవో, ఎమ్మార్వో, ఇతర ముఖ్య నేతలు, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రి మిషనరీ అవార్డు పొందిన కొడముంజ మహేందర్ కు ఆత్మీయ సన్మానం



హుస్నాబాద్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి):

బిఐసిసిఐ ఆధ్వర్యంలో బెస్ట్ రూరల్ ప్రొడక్షన్ ఇండస్ట్రీ అవార్డు అగ్రి మిషనరీ అవార్డు హైదరాబాద్ టీ హబ్ లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ అండ్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ మినిస్టర్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ల చేతుల మీదుగా నవంబర్ 30న అవార్డు అందుకున్న హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన కోడముంజ మహేందర్ ను బుధవారం పట్టణ కేంద్రంలో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి సమాజానికి నేను ఎంతో కొంత చేయాలని తపన తనను ముందుకు నడిపించిందని అన్నారు. ఇండస్ట్రీ రంగంలో ఎదిగి కొందరికి అండగా నిలవాలని ఆశయంతో ముందుకెళుతున్న బడుగు బలహీన వర్గాల రైతు కూలీ బిడ్డ కొడముంజ మహేందర్ కు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల నాయకులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ప్రత్యేకంగా వారి సతీమణి కోడముంజ సరితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ అభివృద్ధికి అందరి సహకారం అందించాలని భవిష్యత్తులో ఇండస్ట్రీ రంగంలో ఎంతోమందికి ఉపాధి కలగాలని ఆ వైపున మనమందరం ఆలోచన చేయాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి హసన్, వెన్న రాజు, పోలు సంపత్, లావుడియా బిఖ్యనాయక్, గాలిపెల్లి శ్రీనివాస్, సంఘ కుమార్, బెజ్జంకి బాబు, పంపర సంపత్, మెరుగు వెంకన్న, ల్యాతాకుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు మంజూరు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 4(ప్రజా జ్యోతి )



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని జైరామ్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ మంజూరు చేయించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మరియు డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగయ్య , మధుసూదన్ రెడ్డి, నర్సింగ్ రావు, సతీష్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బేకు .పవని, సుజాత యాదవ్, లక్ష్మి, నాగమణి, భవాని, లక్ష్మి యాదవ్ , రేణుక,అశ్విని మరియు యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ , ఐ. న్. టి. యూ. సి ,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత విషయంలో రాజీపడేది లేదు

**- జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డ**
**- జగదేవపూర్ మండలంలో విస్తృత పర్యటన**

జగదేవపూర్:డిసెంబర్04(ప్రజాజ్యోతి)



పాఠశాలల్లో విద్యాపరమైన నాణ్యతతో పాటు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలోనూ రాజీపడేది లేదని సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన జగదేవపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో బుధవారం నిర్వహించిన పరఖ్ విద్యాసర్వే పరీక్షకు సంబంధించిన కేంద్రాలైన ప్రాథమికోన్నత పాఠశాల దౌలాపూర్, ప్రాథమిక పాఠశాల మాందాపూర్ లతో పాటు ప్రాథమిక పాఠశాల తీగుల్, కొండాపూర్, బిజి వెంకటాపూర్, బచ్చలగూడ, జగదేవపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో దాదాపుగా ఖాళీలను పూర్తిచేసినందున ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలన్నారు. గతంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన సర్వేలో మన రాష్ట్రం దిగువ స్థాయిలో వుందని , ఈసారి మన రాష్ట్ర ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మాదిరి పరీక్షలు నిర్వహింప చేసి విద్యార్థులను చైతన్య పరచామన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పరాఖ్ విద్యా సర్వేలో మంచి ఫలితాలను ఆశిస్తున్నామన్నారు. సందర్శించిన అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన అమలును పరిశీలించి ఉపాధ్యాయులకు , మధ్యాహ్న భోజన కార్మికులకు సూచనలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ఖచ్చితంగా పాటించాలన్నారు. మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. తీగుల్, పాఠశాలలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో గత పది సంవత్సరాలుగా చదువులో వెనకబడిన విద్యార్థులకు ఉచితంగా బోధన చేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు తొందురు బాల్ రెడ్డిని అభినందించి సన్మానించారు. మందాపూర్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి డిఈఓ శ్రీనివాస్ రెడ్డి భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంట మండల విద్యాధి కారి ఎం.మాధవ రెడ్డి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. సైదులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు గోపికళ, సత్తయ్య, నవనీత, భాస్కర్, నాగరాజు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా హరిహరసుత అయ్యప్ప మహా పడిపూజ

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 4(ప్రజా జ్యోతి )



131- కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రసూన్న నగర్ కోదండ రామాలయంలో భాస్కర్ నాయుడు - నాగమణి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహెూత్సవానికి కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో 41 రోజులపాటు అకుంఠిత దీక్షతో స్వామివారిని కొలుస్తూ అయ్యప్ప స్వాములకు ఆ హరిహర సుతుడు అయ్యప్ప కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదండ రామాలయ కమిటీ సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కు వినతులు స్వీకరించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్" సమీమ్ అక్తర్

సంగారెడ్డి ,డిసెంబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:



సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ పై విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్" సమీమ్ అక్తర్ బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఎస్సీ కుల సంఘాల నుండి వినతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,ఏక సభ్య కమిషన్ చైర్మన్ కుస్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వివిధ కుల సంఘాల నాయకులు స్వచ్ఛంద సంస్థల నుండి ఏక సభ్య కమిషన్ చైర్మన్ వినతులు స్వీకరించారు. జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ, ఎస్సీ కుల సంఘాల నుండి 212 వినతులు అందాయని తెలిపారు .ఎస్సీ వర్గీకరణకు సంబంధించి న్యాయపరమైన అంశాలు, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేయడం కోసం కమిషన్ ఏర్పాటయ్యిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అధ్యయనం కోసం ప్రతిపాదనలు, వినతులు కీలకమైనదని తెలిపారు. సమాజంలోని అన్ని ఎస్సి వర్గాల అభిప్రాయాలు పరిశీలించి, తగిన నివేదిక సిద్ధం చేస్తామన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి కుల సంఘాల అభ్యర్థనలు సేకరించి, రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అధ్యయనం కోసం ప్రతిపాదనలు, వినతులు కీలకమైనదని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభిప్రాయాలు పరిశీలించి, తగిన నివేదిక సిద్ధం చేస్తామన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఎస్సీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హాజరై తమ తమ వినతులను కమిషన్ కు అందించారు. వర్గీకరణ విషయంలో నిర్ణయాలు సమర్థవంతంగా తీసుకుంటే ఎస్సీ వర్గాలకు మరింత సంక్షేమం చేకూరుతుందని హాజరైన వివిధ సంఘాలు నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.అనంతరం కంది మండలకేంద్రం లోని ఎస్సి కాలనీ ని సందర్శించారు , వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో సాంఘికసంక్షేమశాఖ అదనపు సంచాలకులు శ్రీధర్ , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా సాంఘికసంక్షేమశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, సంబంధిత అధికారులు ,వివిధసంఘాలనాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## నేడే మోమిన్ పేట్ కు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మోమిన్ పెట్ డిసెంబర్ (4 ప్రజా జ్యోతి )



నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవానికి తెలంగాణస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచ్చేయుచున్నారని మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ తెలిపారు బుధవారం ఆయన మాట్లాడుతూ నూతన సబ్ స్టేషన్ ప్రారంభించిన తర్వాత రైతు వేదికల్లో కళ్యాణి లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చేయడం జరుగుతుందని తెలిపారు అలాగే మురంగపల్లిలో నూతనంగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పిఎసిఎస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ కమిటీ నాయకులు యూత్ కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు మరియు సభ్యులు కార్యకర్తలు అందరూ ఇక్కడ కార్యక్రమాన్ని కి హాజరై విజయవంతం చేయగలరని మనవి చేయుచున్నాము.

## కళాకారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై అవగాహన

**చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.వెంకటేష్**



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 4 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కేంద్రంలోని ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల సమాచార శాఖ అధికారిని చెన్నమ్మ ఆధ్వర్యంలో మండల పరిధిలో వికారాబాద్ జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులు తమ ఆటపాటలతో నిరుపేద కుటుంబాలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ జీవనోపాధికి ఏ విధంగా ఉపయోగించుకోవాలో కళాకారులు ఆటా పాట ద్వారా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బి.వెంకటేష్, సలీం, గోపాల్, కళాబృందానికి చెందిన వెంకట్ రాములు, శ్రీనివాసులు, బిక్షపతి, సంజీవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గా ఎన్నికైన చిట్టెంపల్లి సుభాష్

మోమిన్ పెట్ నవంబర్4 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రం లో వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చిట్టెంపల్లి సుభాష్ ఎన్నుకోవడం జరిగిందని పార్టీ నాయకులు తెలిపారు బుధవారం పార్టీ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుభాష్ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన మన సుభాష్ ను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయమని పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ

## కార్యక్రమనికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



నందిగామ, డిసెంబర్ 04(ప్రజాజ్యోతి):

నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో నందిగామ మండల కేంద్రం మాజీ ఎంపీటీసీ–1 బందారి చంద్రపాల్ రెడ్డి తన కుమారుడు సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమనికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,పార్టీ అధ్యక్షుడు నర్సింలు, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్ స్వామి,బాల్ రెడ్డి ,సుదర్శన గౌడ్ స్వామి,లక్ష్మన్ నాయక్ స్వామి, అశోక్ గౌడ్ స్వామి,నర్సింహులు, కె కె కృష్ణ, అక్రమ్, రాములు గౌడ్, కృష్ణ గౌడ్, రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో ఎదగాలి.

## -షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.



నందిగామ, డిసెంబర్ 04(ప్రజాజ్యోతి):

యువత తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగ వ్యాపార రంగాలలో రాణిస్తూ స్వయంశక్తితో ఎదగాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.షాద్ నగర్ మున్సిపాలిటీ లోని రెడ్ రోస్ ఫంక్షన్ ఎదురుగా రంగంపల్లి శ్రీనుగౌడ్ ,శ్రీధర్ గౌడ్ బ్రదర్స్ ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహ ఫోమ్ వాషింగ్ సెంటర్ ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు అలవాటు పడకుండా సన్మార్గంలో నచ్చిన పని చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతూ తల్లిదండ్రులకు, కుటుంబానికి భరోసాగా నిలవాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యం కాకుండా స్వయం కృషితో కూడా యువత ఎదగాలన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన క్రిష్ణ రెడ్డి,ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, చాంది తిరుపతి రెడ్డి, కట్ట వెంకటేష్, దంగు శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ నర్సింహా గౌడ్, రంగంపల్లి సురేష్ గౌడ్,మల్లేష్ యాదవ్, దేవగిరి అశోక్, ఎండీ ఫకీర్ పాషా, గణేష్గౌడ్ , వెంకటేష్ గౌడ్ , హరి క్రిష్ణయాదవ్ ,రవి చారి, శంకరయ్యయాదవ్ , లక్ష్మీకాంత్ రెడ్డి, షాబాద్ జంగయ్య యాదవ్ , గోద జంగయ్య యాదవ్ ,నవాజ్, రంగంపల్లి విజయ్, మహాదేవ్, బాలరాజ్ గౌడ్ శేఖర్ గౌడ్ , మల్లేష్ గౌడ్,బొల్లు కుమార్,కొనింటి సాయి, ఏరోళ్ల సాయి,మీదే సుధాకర్ ,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో టాక్సీ డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 7న ఒకరోజు బందును జయప్రదం చేయాలని సిఐటియు ఆటో డ్రైవర్స్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 4(ప్రజా జ్యోతి )



ఆటో టాక్సీ డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 7న ఒకరోజు బందును జయప్రదం చేయాలని సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ డిసెంబర్ 7న ఒకరోజు ఆటో బ్యాక్ వ్యాన్ రాష్ట్రవ్యాప్త బంధు సందర్భంగా సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈఎస్ఐ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలకని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆటో ట్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో క్యాబ్ డ్రైవర్లు ఒకరోజు రాష్ట్ర వ్యాప్త బందును విజయవంతం చేసి తమ డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కు వేలాదిగా తరలి రావాలని గత పది సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఆటో క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పట్టించుకోకపోవడం వలన ఆటో క్యాబ్ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురైనారు ప్రస్తుత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో క్యాబ్ డ్రైవర్లకు అధికారంలోకి రాగానే సంవత్సరానికి 12000 ఇస్తామని ప్రకటించడం జరిగింది అదేవిధంగా ఆటో మోటారు రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది అయినా ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ జీవనోపాధిపై పెద్ద దెబ్బ తగిలింది నష్టపోయిన డ్రైవర్లను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రవాణాశాఖ మాత్యులు పలు సందర్భాలలో చెప్పడం జరిగినది అయినా గత 12 నెలలు గడుస్తున్న ఆదుకున్న దాఖలాలు లేవు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బ తినడం వలన చాలామంది డ్రైవర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు నష్టపోయిన డ్రైవర్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి నష్టపోయిన డ్రైవర్ల పక్షాన ఆటో సంఘాలు అనేకమైన ధర్మాలు ఆందోళనలు చేయడం జరిగినది హైదరాబాద్ నగరంలో గత 11 సంవత్సరాల నుండి పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది ఈ మీటర్ చార్జీలు పెంచకపోవడం వలన డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో మీటర్ చార్జీలు పెంచాలి గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలి. ఓలా ఉబర్ రాపిడో ద్వారా అక్రమంగా నడిపిస్తున్న టూవీలర్లను నిషేధించాలి ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి యాక్సిడెంట్ బీమాను 10 లక్షల కు పెంచి సాధారణ మరణాలకు వర్తింప చేయాలి 50 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పెన్షన్లు కనీసం 5000 ఇవ్వాలి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలి రాష్ట్రంలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం టాక్సీ వాహనాలకు యూనిఫామ్ నిర్ధారణ చేయాలని ఈనెల ఏడో తారీఖున తలపెట్టిన ఆటో బందును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో యూనియన్ కుత్బుల్లాపూర్ మండల నాయకులు ఎస్కే ఖలీల్ ,వినయ్ సద్దాం, శ్రీనివాస్, యూనిస్ సయ్యద్ మహారాజ్ కాజా తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే మాజీ ఎంపీ పరామర్శ





- అలూరు ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):

ఆలూరు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆలూరు ప్రమాద బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే కాలే యాదయ్య మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అంతకుముందు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆలూరు లారీ ప్రమాద ఘటనలో నలుగురు చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. చనిపోయిన మూడు కుటుంబాలకు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి 50,000 వేలు తన సొంత నిధులు అందజేశారు. వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చును భరిస్తానని రంజిత్ రెడ్డి ప్రమాద బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. తమ కుటుంబాల ఆక్రందనను పంచుకున్న మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రంజిత్ రెడ్డి ఆప్యాయత పలకరింపు స్పందన చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్, టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, షాబాద్ దర్శన్, మర్పల్లి కృష్ణారెడ్డి, ఆలూరు గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు,బర్ల యాదయ్య, గిరిధర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షుడు మానయ్య, గోపాల్, ఏఎంసీ డైరెక్టర్లు జనార్ధన్, మల్లేష్, సత్తయ్య, ముక్కు రవి, తోట శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయోత్సవాలను విజయవంతం చేయండి

**- ప్రజాపాలన విజయోత్సవాల అసెంబ్లీ కోఆర్డినేటర్ వినోద్ రెడ్డి**
**- సంవత్సర కాంగ్రెస్ పాలనపై విమర్శలు తగవు**
**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విజయోత్సవ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ప్రజాపాలన విజయోత్సవాల అసెంబ్లీ కోఆర్డినేటర్ వినోద్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ వినోద్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగా సంవత్సరం గడవకముందే ఎన్నో విమర్శలు చేస్తున్నారని అన్నారు. సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఆరోగ్య భరోసా కింద పది లక్షల బీమా లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.



రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, షాబాద్ దర్శన్, ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, ఏఎంసీ డైరెక్టర్లు జనార్ధన్, మల్లేష్, సత్తయ్య, నవాబ్ పేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, గిరిధర్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, శంకర్, శ్రీశైలం వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి, ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక ధన్యవాదాలు

**- అందోల్ చెరువు కట్టపై సుందరీకరణ పనులు, నూతన గెస్ట్ హౌస్ , ఇరిగేషన్ ద్వారా టూరిజం డెవలప్మెంట్**
**- జోగిపేట స్కోర్ మాజీ అధ్యక్షులు సంగమేశ్వర్**

**సంగారెడ్డి , డిసెంబర్ 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**

సంగారెడ్డికి తలమానికమైన సింగూరు ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం, మంత్రులు చిత్తశుద్ధితో అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చారని, దానిలో భాగంగానే సింగూర్ ప్రాజెక్టు వద్ద గల పెద్దరెడ్డిపేట్ వద్ద 800 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని పెదరెడ్డిపేట వద్ద ప్రధాన లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా అందోల్ , పుల్కల్ వట్టిపల్లి, అల్లాదుర్గం, రేగోడు, టేక్మాల్ మండలాలు సత్యషామలం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని అందుకు జోగిపేట స్కోర్ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ ఇరిగేషన్ శాఖ మాత్యులకు, ఆరోగ్యశాఖ మాత్యులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ గత కొన్ని రోజుల ముందు హైదరాబాదులోని జల సౌదా ఇ ఎల్లో సి కార్యాలయంలో ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ జిల్లాలోని ఇరిగేషన్ ఎస్సీ ఈఈ లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దానిలో సింగూర్ అభివృద్ధి గురించి చర్చించడం జరిగిందని సంగమేశ్వర్ వివరించారు. ఈ లిఫ్ట్



ఇరిగేషన్ ద్వారా రెండు 2 టీఎంసీ వాటర్ ను విడుదల చేసి 72 చెరువులను నిండుకుండలా నింపుతారని , తద్వారా ఆరు మండలాల్లో ని పొలాలకు నీరు అందుతుందన్నారు. జోగిపేట, విషయానికి వస్తే అందోల్ చెరువు కట్టపై ఉన్న గెస్ట్ హౌస్ శిథిలం కావడంతో దాని కూలగొట్టి , దాన్ని ఇరిగేషన్ వారికి అప్పగించి అక్కడ అక్కడ నూతన గెస్ట్ హౌస్ తో పాటు పల్ అభివృద్ధి పనులు, నూతన బోట్ , టూరిజం డెవలప్మెంట్ చేయనున్నారని ఆయన వివరించారు .అలాగే సింగూర్ ఏరియాలో మూడు రిసార్ట్స్ ఏర్పాటుచేయనున్నారని ఒకటి భూసారెడ్డిపల్లి విలేజ్ వద్ద, మక్త క్యాసారం వద్ద ,ఇంకోకటి సింగూర్ వద్ద ఏర్పాటు చేసి టూరిజను అభివృద్ధి పరచనున్నారన్నారు. సింగూర్ అభివృద్ధి ద్వారా జిల్లాకు చాలా మేలు జరుగుతుందని ఎందుకు మంత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరా మహిళా శక్తి సంఘాలకు రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి

**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి ,డిసెంబర్ 4 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**



ఇందిరా మహిళా శక్తి సంఘాలకు , ఎస్సీ, ఎస్టీ , బీసీ కార్పొరేషన్లకు బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బ్యాంకర్లను ఆదేశించారు . బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ - ఇందిరా క్రాంతి వంటి ప్రాధాన్యత గల పథకాల కింద రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంఘాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి బ్యాంకులు సహకారాలు అందించాలని అన్నారు .సామాజిక, ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొందించేందుకు రుణాలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత , వేగం అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. బ్యాంకులు, రుణగ్రహీతల మధ్య సమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకులదేనని ఆమె పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని కలెక్టర్ స్పష్టంచేశారు .ఈ సమావేశంలో ఆర్‌బీఐ మేనేజర్ తాన్య, నాబార్డ్ డిడిఎం కృష్ణ తేజ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ గోపాల్ రెడ్డి, జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంత కుమారి, పిడీ మెప్మా గీత, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రామాచారి, ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో ఘన విజయం హనుమగాల రమేష్

**కేశంపేట డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**



కేశంపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఘనవిజయం సాధించిన హనుమగాల రమేష్ కేశంపేట మండల పరిధిలోని పోమల్లపల్లి గ్రామానికి చెందిన హనుమగాల రమేష్ కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు ఇటీవల ప్రభుత్వం నిర్ణయించిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందారు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని అన్నారు అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు షాద్నగర్ ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ కు అదేవిధంగా మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడ వీరేశం మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# హరీశ్ రావు జోలికొస్తే ఖబర్దార్

**- బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి కోనపురం శిశుపాల్**

**చేవెళ్ల డిసెంబర్ 04(ప్రజా జ్యోతి)**



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు జోలికి వస్తే ఖబర్దార్ ఊరుకునేది లేదని బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి కోనపురం శిశుపాల్ హెచ్చరించారు. బుధవారం చేవెళ్లలో విలేకరుల తో మాట్లాడుతూ...చక్రధర్ అనే వ్యక్తి హరీశ్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హరీశ్ రావు గత పదేళ్లలో రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని, ఫోన్ ట్యాపింగులు చేయాల్సిన అవసరం ఆయనకు లేదన్నారు. ప్రభుత్వం హరీశ్ రావు అరెస్ట్ చేస్తామని ప్రచారం చేస్తున్నారని, అదే జరిగితే విద్యార్థిలోకాన్ని ఏకం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ముందు కంప్లైంట్ ఇచ్చిన చక్రధర్ ను అరెస్ట్ చేయాలని, అతనిపై ఇప్పటికీ 10కి పైగా కేసులు ఉన్నాయని గుర్తుచేశారు. ఇందులో కిడ్నాప్, ట్రెస్పాస్, సైబర్ క్రైమ్, చీటింగ్ కేసులతో పాటు రేప్ కేసు కూడా ఉందని గుర్తుచేశారు. అమ్మాయిలను వేధించే వ్యక్తి ఫిర్యాదు చేస్తే హరీష్ రావు పై కేసు నమోదు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నేతలు జంగయ్య, దత్తాత్రేయ, కార్తిక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుల్ బాగ్ కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా...

**- బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి...**

**బాలానగర్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :**

బాలానగర్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధి ఫుల్ బాగ్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ నివాసాల నుండి డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లడానికి స్థానిక బాలనగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి చొరవతో నూతన పైప్ లైన్ పనులు బధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాదాపు డ్రైనేజి పైప్ లైన్ పనులు పూర్తి కావస్తున్న సందర్భంగా వాటర్ వర్క్స్ బాలానగర్ సెక్షన్ డిజియం షంషేర్ తో కలిసి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పూల్ బాగ్ కాలనీ అధ్యక్షులు సభాపతి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, దేవులపల్లి కృష్ణమూర్తి, త్రీకోటేశ్వరరావు, అజిముద్దిన్, దిట్టకవి గౌతమ్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహిళా దక్షత సమితి విద్యాసంస్థను సందర్శించిన గవర్నర్

**-విద్యలో ప్రతిభకు ఐదుగురు విద్యార్థులకు మెమెంటోలు అందజేత**



**ముషీరాబాద్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :**

నాలుగు దశాబ్దాలుగా సమాజ సేవలో నిమగ్నమైన మహిళా దక్షత సమితి విద్యాసంస్థలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం సందర్శించారు. మహిళలకు ఉన్నతవిద్య అందించి, వారికి సాధికారత కల్పించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన ఈ సంస్థలు ఈ ప్రాంతంలో మహిళా విద్యతో పాటు సామాజికంగా వారినిపైకి తేవడంలో అపార కృషిచేశాయి. ఈ కార్యక్రమంలో ఎంబీజీ గ్రూప్ ఛైర్మన్ బిజయ్ మంధాని, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వినోద్ కె.అగర్వాల్, పారిశ్రామిక వేత్త, ఎండీఎస్ ట్రస్టీ ప్రకాష్ గోయెంకా, గూగుల్ మ్యాప్స్ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ విజయ్ కుమారస్వామి, ఎండీఎస్ సెక్రటరీ అరుణా మలానీ, జయా బహేతి, రాజ్ శ్రీ జైన్ తదితరులు పాల్గొన్నారు. విద్యలో అపార ప్రతిభ చూపిన ఐదుగురు టాపర్లు కె.సాయి సత్యవేణి, శృతి, అలేయమ్మ సారా, బి.నీహారిక, జి.మాధవి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా మెమెంటోలు బహూకరించారు.

## హయత్ నగర్ లో ఘనంగా విరాజ్ చిల్డ్రన్స్ క్లినిక్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్4( ప్రజా జ్యోతి )**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు లోని సుబ్రహ్మణ్య కాలనీ స్మార్ట్ పాయింట్ వెనక వైపు నూతనంగా ఏర్పాటు చేసిన విరాజ్ చిల్డ్రన్స్ క్లినిక్ ను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ సోనీ క్రాంతి కుమార్ తో కలసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా సుబ్రహ్మణ్యం నగర్ లో క్లినిక్ ప్రారంభించడంఅభినందనీయమని,క్లినిక్ కు వచ్చే రోగులకుమెరుగైన వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అనంతరం క్లినిక్ నిర్వాహకులు సోనీ క్రాంతి కుమార్ మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాలపేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు క్లినిక్ ప్రారంభించడం జరిగిందని, అందరికీ అందుబాటు ధరల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప,సీనియర్ నాయకులు గంగాని శ్రీను, అరుణ్, కాలనీ వాసులు గోపాల్ రావు, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు హామీలు నమ్మి మోసపోయి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు....



**కూకట్ పల్లి, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలు బూటకపు మాటలు నమ్మి మోసపోయిన ప్రజలు తిరిగి మళ్లీ గులాబీ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని హైదర్ నగర్ డివిజన్ లో ఉద్యమకారులు శ్రీకాంత్, కూకట్ పల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణతో పాటుగా 50 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో పేద ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలమైన ఇప్పటివరకు పెన్షన్లు పెంచలేదని అందించాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా సంవత్సరం ముగిసిందని ప్రభుత్వం విజయోత్సవ సభలు చేసుకుంటున్నారు. ప్రజలకు ఏమి చేశారని ఏ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని సంబరాలు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకొని ఉద్యమకారులు ప్రజలు తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాబోయే రోజుల్లో మళ్లీ వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ రంగారావు, ఎర్రబెల్లి సతీష్ రావు, పెద్ద భాస్కర్, సింగం శ్రీకాంత్ నరసింగ్ రావు , విష్ణు , రషీద్ రాము షాదుల్లా రవీందర్ బాలరాజు యాదవ్ రబ్బానీ నరేందర్ రెడ్డి సాజిద్ రాంబాబు బాల హరీష్ రావు ,రోజా రామకృష్ణ గౌడ్ , కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్ రావు, వెంకట్ రావు, షరీఫ్ హమీద్, కలీం , సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి...



**కూకట్ పల్లి, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :**

అభివృద్ధి పనులలో భాగంగా నూతన భూగర్భ డ్రైనేజీ పనులను వేగవంతం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులోకి తీసుకురావాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి నుండి గోపాల్ నగర్ మార్గంలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పనులను, బాలాజీ నగర్ లో డివిజన్ ఖైతాలపూర్ పార్క్ వద్ద డ్రైనేజీ లేక రోడ్ల పైన నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకొని స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు తో కలిసి బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన డ్రైనేజీ పైప్ లైన్ పనులు జాప్యం జరుగుతుందని అధికారులు ఆలస్యం చేయకుండా త్వరలో వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా బాలాజీ నగర్ డివిజన్ కైతలాపూర్ పార్కు వద్ద డ్రైనేజీ నీళ్లు రోడ్డుపై చేరడం వలన ప్రజలు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని డ్రైనేజీకి కావలసిన నిధుల అంచనా వేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మాజీ కార్పొరేటర్ బాబురావు, రాజేష్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి లో అంబరానంటిన కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు



**కూకట్ పల్లి, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :**

కూకట్పల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణా లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు మంగళవారం మూసాపేట వై జంక్షన్ వద్ద కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శ్రేణులకు పంచిపెట్టి, పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అక్కడ వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ బీజేపీ, బిఆర్ఎస్ నాయకులకు, వారి పాలనపై చాలెంజ్ చేశారు. వారు ఇచ్చిన అమలు చేయని ఎక్కడైనా ఎప్పుడైనా చర్చకు సిద్ధమన్నారు. చార్జిషీట్ వేయాల్సివస్తే ముందుగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మీదే వేయాలన్నారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని రూ .8 లక్షల కోట్ల అప్పులపాలు చేసిన చరిత్ర కెసిఆర్ ది అన్నారు. రూ. 53 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం భారతదేశంలోనే ఎక్కడా లేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి చూపిస్తుందన్నారు. పేద ప్రజలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, వేణు,లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రిటైల్ ఇన్వెస్టర్ల కోసం హైదరాబాద్ లో తొలి అవగాహన కార్యక్రమం

ముషీరాబాద్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) : ద ఇండియన్ రీట్స్ అసోసియేషన్(ఐఆర్ఏ), భారత్ ఇన్విట్స్ అసోసియేషన్(బీఐఏ) సంయుక్తంగా మొట్ట మొదటి ఉత్పత్తి అవగాహన కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించినట్లు ఇండియన్ రీట్స్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ప్రధానంగా రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(రీట్స్), ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(ఇన్విట్స్) గురించి పెట్టుబడిదారుల్లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పెట్టు బడిదారులకు అవగాహన కల్పించడం, రీట్స్, ఇన్విట్స్ స్వీకరణను ప్రోత్సహించడం, ఆపరేటింగ్, రెగ్యులేటరీ వాతావరణాన్ని బలోపేతం చేయడం, క్యాపిటల్ మార్కెట్లను బలోపేతం చేయడం, మొత్తం ఇన్వెస్టర్ల అవగాహనను పెంచడం ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. బ్రూక్‌ఫీల్డ్ ఇండియా రియల్ ఎస్టేట్ ట్రస్ట్, ఎంబసీ ఆఫీస్ పార్క్స్ ఆర్ఈఐటీ, మైండ్ స్పేస్ బిజినెస్ పార్క్స్ ఆర్ఈఐటీ, నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ అనే నాలుగు పబ్లిక్ లిస్టెడ్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(రీట్స్) మన దేశంలో పబ్లిక్‌గా లిస్ట్ అయి ఉన్నాయన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(ఇన్విట్లు) రోడ్లు, పంపిణీ, పైప్ లైన్లు, టెలికాం, వేర్ హౌసింగ్ లాంటి వివిధ మౌలిక సదుపాయాల రంగాలలో ఆదాయాన్ని సృష్టించే ఆస్తులను కలిగి ఉన్నాయన్నారు.




# కార్యకర్తలను విస్మరిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

- పార్టీలో కార్యకర్తలకు గుర్తింపు కరువైపోయింది
- చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి



చేవెళ్ల డిసెంబర్ 04(ప్రజా జ్యోతి): చేవెళ్లలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తలను ఎమ్మెల్యే కాలే యాదయ్య విస్మరిస్తున్నారని చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్న గారి శ్రీకాంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సమాచారం ఇవ్వకుండా లీడర్లతో మాత్రమే పార్టీ కార్యక్రమాలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించడం ఏమిటని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఎందుకు ఇలా చేస్తున్నారో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే పార్టీలోకి వచ్చిన తర్వాత ఎన్నికలలో పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వారికి గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వెళ్ళబుచ్చారు. పార్టీ జెండాలు మోసిన వారికి ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా ఎమ్మెల్యే యాదయ్య ఎందుకు స్వార్ధ రాజకీయాలు చేస్తున్నారని అడిగారు. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ వచ్చారన్న అభిమానంతో పార్టీ కార్యక్రమాలకు రావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పాత కొత్త అందరికి సమానంగా సమాచారం ఇస్తే బాగుంటుందని హితవుపలికారు. ఎమ్మెల్యే, మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పటికైనా తమ ప్రవర్తనతీరు మార్చుకుని సమాచారలోపం లేకుండా చూడాలన్నారు. సమాచారం ఇస్తే సహకరించి ముందుకు సాగుతామని పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలతో కలిసి కృషి చేస్తామని అన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు మంజూరు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ప్రజాజ్యోతి) నవంబర్ 4 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని జైరామ్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గ గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ మంజూరు చేయించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాఒ పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మరియు డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగయ్య , మధుసూదన్ రెడ్డి, నర్సింగ్ రావు, సతీష్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బేకు .పవని, సుజాత యాదవ్, లక్ష్మి, నాగమణి, భవాని, లక్ష్మి యాదవ్ , రేణుక,అశ్విని మరియు యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ , ఐ ఎన్ టి యు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలలో భాగంగా 126 డివిజన్ జగద్గిరిగుట్ట లో కొలన్ హన్మంత్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4 ( ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలలో భాగంగా 126 డివిజన్ జగద్గిరిగుట్ట బస్సు స్టాప్ పరిధిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశుద్ధ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని కార్మికులకు చీరలు మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాల కో-ఆర్డినేటర్ ఇంచార్జి డాఒ. పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వరమ్మ, డివిజన్ అధ్యక్షులు గణేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలయ్య, నరేందర్ రెడ్డి , రవి, శ్రీనివాస్ చారీ , బూచి రెడ్డి,పిల్లి ఆంజనేయులు,వేణు గౌడ్, భరత్, ఆర్ .కే, రామకృష్ణ, అఖిల్, రత్నేశ్వర్, రాంబాబు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు స్వాతి, అనిత రెడ్డి, సన తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్నాండెజ్ ఫౌండేషన్, శ్రీ సత్యసాయి హెల్త్, ఎడ్యుకేషన్ ట్రస్ట్ మధ్య ఎంఓయూ



ముషీరాబాద్, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) : ఫెర్నాండెజ్ ఫౌండేషన్ పరిశోధనా విభాగానికి చెందిన ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ మాతా, నవజాత శిశువుల ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహకరించడానికి పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్ట్ అయిన శ్రీ సత్యసాయి హెల్త్, ఎడ్యుకేషన్ ట్రస్ట్ (ఎస్ఎస్ఎస్‌హెచ్,ఈటీ) తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్, ఎండీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా మధుమేహం, ముందస్తు జననాలతో సహా తల్లుల అనుభవాలు, మాతా, శిశు ఆరోగ్య విషయాలపై శిక్షణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి కూడా ఈ రెండు సంస్థలు పరిశోధనలో సహకరించు కుంటాయని తెలిపారు. శ్రీ సత్యసాయి హెల్త్, ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సి.శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక స్థితితో సంబంధం లేకుండా ప్రతీ తల్లికి ఉత్తమమైన సంరక్షణను అందించడమే లక్ష్యం అన్నారు.

# సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియమించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు

-యెన్నెపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ కావలి రమేష్ ముదిరాజ్



మొయినాబాద్ డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని యెన్నెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి రమేష్ ముదిరాజ్ కి సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియమి౦చారు. ఈ సందర్భంగా బుధవారం ప్రజా జ్యోతి ప్రతినిధితో రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం లో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తనకి బాధ్యతలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నియమ నిబంధనాలకు కట్టుబడి అంకిత భావంతో పనిచేస్తానని అందరిని సమన్వాయం చేసుకుంటూ ముందుకు వెళుతానని కాంగ్రెస్ పార్టీ బలోపేతనానికి కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా రమేష్ ముదిరాజ్ తెలియజేశారు.

# వనస్థలిపురంలో ఘనంగా గ్రానియాస్ ప్రారంభోత్సవం

అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 4 ( ప్రజాజ్యోతి) వనస్థలిపురం రత్నదీప్ సూపర్ మార్కెట్ ఎదురుగా రెడ్ ట్యాంక్ రోడ్డులో ఘనంగా గ్రానియాస్ బ్రౌనీస్ షేక్స్ పిజ్జా ను ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రానియాస్ పిజ్జా నిర్వాహకుల తో కలిసి బుధవారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగాదేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం వెజ్ నాన్ వెజ్ ఆహార పదార్థాలను మాంసాహార ప్రియుల కోసం వనస్థలిపురంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు.

## లక్ష్మణ్ గౌడ్ నివాసంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ...



**కూకట్ పల్లి, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ కాలనీ కి చెందిన పి.శివరాజ్ గౌడ్ సోదరుడు లక్ష్మణ్ గౌడ్ నివాసంలో అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ భిక్ష కార్యక్రమానికి ఆమీన్ పూర్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అయ్యప్ప స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భిక్ష అనంతరం స్వాములను ఘనంగా సన్మానించారు.

## పది రోజుల్లో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం దారుణం

**-ర్యాంకుల పేరిట విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేసే విధానాలను ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు మానుకోవాలి**

**-ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :**



దాదాపు పది రోజుల వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకోవడం దారుణం అని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. ర్యాంకుల పేరిట విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేసే విధానాలను ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు మానుకోవాలి. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న కాలేజీలపై ప్రభుత్వం త్వరలో కఠిన చర్యలు తీసుకుంటుంది. విద్యార్థులు అధైర్యపడి క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకొని తల్లితండ్రులకు గర్భశోకం మిగిల్చవద్దని కోరిన గొల్ల జాన్ తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు ఏదైన అత్యవసర సమస్య ఉంటే నా మొబైల్‌నెంబర్‌ను9700444090లేదాnsuigollajohn@gmail.com ఈ మెయిల్‌కు తెలియజేయాలని, చావు సమస్యకు అంతిమ పరిష్కారం కాదు - బ్రతికి సాధించాలని విద్యార్థులకు గొల్ల జాన్ తెలిపారు.

## బంగ్లాదేశ్ హిందువుల పై దాడులు అమానుషం:వై ఎస్ ఆర్.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)**

భాగ్యనగర్ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,ఈ సందర్భంగా వైఎస్ఆర్ స్పందన ప్రపంచంలో హిందూయేతర మతస్తుల అన్ని విషయాల్లో స్పందించి మానవ హక్కులు,అహింస పాఠాలు వల్లెవేసే కాంగ్రెస్ కమ్యూనిస్టు మేదావులు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అత్యంత పాశవికమైన దాడులపై మాత్రం నోరు పెదపకపోవడం నీచమైన అంశం,బంగ్లాదేశ్ లో నిరుపేదల కడుపునింపిన ఇస్కాన్ కు చెందిన చిన్మొయ్ దాస్ ను అక్రమంగా అరెస్టు చేయడం వారి కుటిల నీతికే చెందింది.నోబెల్ శాంతి బహుమతి పొందిన వ్యక్తి నేతృత్వంలో ఉన్న దేశంలోనే శాంతికి విఘాతం కలగడం మంచిది కాదు.ఆఖరికి మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతూ కనీసం న్యాయ వాదులను కూడా వాదించే అవకాశం ఇవ్వకుండా చేయడం బంగ్లాదేశ్ మతోన్మాదులకు చెల్లింది. ఇప్పటికైనా ఐక్యరాజ్య సమితి తో కలిసి బంగ్లాదేశ్ లో శాంతి స్థాపనకు పౌర సమాజం కృషి చేయాలి.

## సమస్యల వలయంలో గురుకులాలు బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి చటరి దశరథ్





**- కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు**

**- సరైన త్రాగునీరు సౌకర్యం లేక స్థానాలకు వాడే నీళ్ళనే తాగుతున్న విద్యార్థులు**

**- గదులకు కిటికీలు లేవు, మరుగుదొడ్లకు తలుపులు లేవు**

**- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న గురుకులాల ప్రిన్సిపాల్స్**

**చేవెళ్ల డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):**

పేద విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా, కార్పొరేట్ విద్యకు దీటుగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తే, నేటి ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని నీరుగారుస్తూ విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బుధవారం చేవెళ్లలో ఉన్న పలు గురుకుల పాఠశాలలను బీఆర్ఎస్వి నాయకుల బృందం పరిశీలించేందుకు వెళ్లగా అక్కడ సిబ్బంది అడ్డుకున్నారు, విద్యార్థులతో మాట్లాడనివ్వకుండా పాఠశాల ప్రధాన ద్వారాన్ని మూసి వేశారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రీతి పనితీరును నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో ఇదే గురుకుల పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కరిశాయాన్ని, ఎంతోమంది విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారని, ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన కూడా వెలుగు చూసిందని మండిపడ్డారు. విద్యార్థుల పట్ల పాఠశాల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కాస్మోటిక్ చార్జీలను ఉపాధ్యాయులే కాజేస్తున్నట్లు విద్యార్థులు చెబుతున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటును నాటు నుంచి ఇప్పటికీ గురుకుల భవనాలకు అద్దెలు చెల్లించలేదని, భవనాలలో కనీస వసతులు లేవని మండిపడ్డారు. వందల మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఏ ఒక్క మరుగుదొడ్డి కూడా సక్రమంగా లేదని, నిర్వహణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని భయబట్టరు. మరుగుదొడ్లకు, స్నానాల గదులకు తలుపులు లేవని, విద్యార్థుల భోజనం హాల్ సమీపంలో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రతకు నిలయంగా మారిందని మండిపడ్డారు. కనీసం విద్యార్థులతో మాట్లాడే అవకాశాన్ని కూడా పాఠశాల ప్రిన్సిపల్ ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటని? సమస్యలు లేకుంటే విద్యార్థులతో మాట్లాడించే అవకాశం ఉంటుంది కదా! అని అన్నారు. చలికాలం ప్రారంభమైనప్పటికీ వసతి గదులకు కిటికీలు కూడా లేవని, కండ్ల ముందు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం కళ్ళు మూసుకుందని ఎద్దేవా చేశారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలో సిబ్బంది సైతం ఇష్టానుసారంగా మాట్లాడుతూ, బెదిరింపులకు దిగుడం దారుణమని మండిపడ్డారు. గతంలో గురుకులలో సీట్లకోసం తల్లిదండ్రులు పోటీపాడేవారు, ఇప్పుడు టీ సి తీసుకోవడంలో పోటీపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు గుండమల్ల పాండుగౌడ్, కె. శ్రీధర్ రావ్, మరియు జిల్లా నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డి, ఆసిఫ్, తేజ రాకేష్, అభిషేక్, ఉదయ్, పృధ్వి, ఎజాస్, భాస్కర్, ప్రశాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తెలంగాణ ఔషద నియంత్రణ అధికారుల సమన్వయంతో హైదరాబాద్ ఉప్పల్ లోని నకిలీ వైద్యుల పై వరుస తనిఖీలు





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)**

తేదీ 01-12-2024 న తెలంగాణ వైద్య మండలి పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రాంతంలో ని బీరప్ప గూడా అంజలి క్లినిక్ నిర్వహించే బి. శ్రీను నకిలీ వైద్యుడి సెంటర్ లో తనిఖీ లు నిర్వహించగా అనుమతి లేకుండా పెద్ద ఎత్తున అల్లోపతి మందులు నిల్వ ఉన్నాయని గుర్తించి కౌన్సిల్ అధికారులు వెంటనే రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ కమీషనర్ కమలహాసన్ రెడ్డి గారికి సమాచారం చేరావేయగా వెంటనే స్పందించిన డ్రగ్ కంట్రోల్ అధికారులు 02-12-2024 సాయంత్రం సదరు నకిలీ వైద్యుడి సెంటర్ పై తనిఖీలు నిర్వహించారు. శ్రీమతి అంజుమ్ అబిదా, శామీర్‌పేట్ అసిస్టెంట్ డైరెక్టర్, పర్యవేక్షణలో మేడ్చల్ మల్కాజి గిరి డ్రగ్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మి నారాయణ, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, షామీర్‌పేట, బి. ప్రవీణ్ మరియు మేడిపల్లి డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పి. అంబేద్కర్, అంజలి క్లినిక్, డి. నెం: 2-14-1, షాప్ నెం. . 1, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం.2, బీరప్పగడ్డ, ఉప్పల్ ఖల్సా (వి ), ఉప్పల్ (ఎం ), మేడ్చల్ - మల్కాజ్‌గిరి (డి ), తెలంగాణ రాష్ట్రం యాంటీబయాటిక్స్ (టాబ్లెట్లు, క్యాప్సూల్స్ ఇంజెక్షన్లు) కలిగిన అల్లోపతిక్ ఔషధాల యొక్క పదిహేడు (17) రకాల మందులు స్వాధీనం చేసుకున్నారు. బానోతు శ్రీను, పి ఎం పి ఆధీనం నుండి స్టెరాయిడ్స్, యాంటీ ఫంగల్, పెయిన్ కిల్లర్స్ మొదలైనవి చెల్లుబాటు అయ్యే డ్రగ్ లైసెన్స్ లేకుండా మరియు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940లోని సెక్షన్-18(సి)ని ఉల్లంఘించిన మందుల నిల్వ ఉంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ: రూ. 20,500/- అని మరియు ఎల్ బి నగర్ కోర్టు లో కేసు వేయనున్నారని డ్రగ్ కంట్రోల్ అధికారులు తెలియచేసారు.

# కర్ణాటకలో 8వ ఫెడరేషన్ కప్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ కు ఎన్నికైన తెలంగాణ పురుషుల జట్టు శిబిరం ముగింపు కార్యక్రమం

**-అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)**

డిసెంబర్ 6/12/2024 తేది నుండి 8/12/2024 తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని కుశల్ నగర్ ,కొడుగు జిల్లాలో జరిగే 8వ ఫెడరేషన్ కప్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ కోసం ఎంపికైన తెలంగాణ పురుషుల జట్టుకు సన్నదత శిబిరాన్ని ఈనెల 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు ఏఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాట్మెంటన్ గ్రౌండ్స్ లో సన్నదత శిబిరం నిర్వహించిఈరోజు ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండారి లక్ష్మారెడ్డి వివిధ జిల్లాల నుండి సన్నదత శిబిరానికి ఎంపికైన క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ జట్టును ప్రథమ స్థానంలో నిలపాలని, క్రీడల ద్వారా ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని క్రీడాకారులకు తెలిపారు, కాలనీవాసుల అభ్యర్థన మేరకు తన వంతు సహకారంగా ఏఎస్ రావు నగర్ బాల్ బ్యాడ్మింటన్ కోర్టుకు రెండు సీసీ కెమెరాలు, కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, నిర్మాణం



చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష, సోమశేఖర్ రెడ్డి గారు, కొత్త రామారావు టిఆర్ఎస్ లీడర్, కాసం మైపాల్ రెడ్డి, తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి వివి రమణ, రామకృష్ణ రావు, రవీందర్ గౌడ్, వీరభద్ర రావు దుర్గయ్య, రవీందర్, సాయినాథ్ గౌడ్, సూర్యనారాయణ (సూరి), సుబ్బారావు, వివి రమణ. ప్రధాన కార్యదర్శి తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం తదితరులు పాల్గొన్నారు.

# కనీసం వార్డు మెంబర్ గా కూడా గెలవలేని నీవా మా నాయకులైన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలను అనేది

**- నోరు అదుపులో పెట్టుకో భూపతి రెడ్డి : బిఆర్ఎస్ నాయకులు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4**



ప్రజాపాలన విజయోత్సవాలలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు గారిపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తూ ఈరోజు సాయంత్రం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, 131 డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, కిషోర్ చారి, నదీమ్ రాయ్ లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ మరియు బెస్ట్ ఎమ్మెల్యే గా ప్రజల మన్ననలు పొందిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఒక వార్డు మెంబర్ గా కూడా గెలవని భూపతి రెడ్డి కి ఎమ్మెల్యే ని విమర్శించే అర్హత లేదు. నువ్వు ఎంత నీ బ్రతుకు ఎంత.పైరవీల రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ భూపతిరెడ్డి ఈరోజు నువ్వు అనుభవిస్తున్న ఆస్తి ఓ సినీ హీరో పుణ్యం అని తెలుసుకో వారిని మోసం చేసే ఈ స్థాయికి వచ్చిన చరిత్ర నీది అని కుత్బుల్లాపూర్ ప్రజలందరికీ తెలుసు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా చెప్పుకునేందుకు ఏనాడైనా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన చరిత్ర నీకు ఉందా. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీని ఎత్తుకొని మాట్లాడే నువ్వు ఏనాడైనా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసినవా.. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఇతర పార్టీలకు అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన చరిత్రనీది . భూపతి రెడ్డి గుండెల మీద చేయి వేసుకొని చెప్పు.. 2019 పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పోటీకి నిలబడితే వారు వారి కుటుంబ సభ్యులు నీ వద్దకు వచ్చి నీ ఆఫీసును పార్టీ కార్యాలయానికి ఇమ్మంటే ఇవ్వకుండా తప్పించుకుని తిరిగినది వాస్తవం కాదా.ఎమ్మెల్సీ , ఎమ్మెల్యే గారి పైన అసత్య ఆరోపణలు చేసే నైతిక హక్కు నీకు లేదు నువ్వు చేసే ఆరోపణలకు నీకు దమ్ముంటే రోజా చెయ్ లేదా మొక్కు నీళ్లకు రాసి క్షమాపణలకు కోరుకో. నువ్వే కదా ఎమ్మెల్సీ ఇంటి చుట్టూ ఎమ్మెల్యే ఇంటి చుట్టూ మరియు కార్యాలయ చుట్టూ తిరిగి వాళ్ల కాళ్ల చేతులు పట్టుకొని నీ పైరవీలకు మద్దతు కోరిన మాట వాస్తవం కాదా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందరికీ తెలుసు నువ్వు పెద్ద పైరవి కారుడువని. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తండ్రిగారైన కీర్తిశేషులు మున్సిపల్ చైర్మన్ గారి కుటుంభం వద్ద పనిచేసి నెల నెల జీతం తీసుకున్న మాట వాస్తవం కాదా, నువ్వు తెల్ల బట్టలు వేసుకుని నీకు రాజకీయ భిక్ష పెట్టిందే ఎమ్మెల్యే కె.పి. వివేకానంద అన్న గారి కుటుంబం అన్న మాట వాస్తవం కాదా. నీ స్థాయి మరిచి నీ గతం మరిచి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నావ్ హరీష్ రావు గారి పైన మోపిన తప్పుడు కేసులపై తప్పకుండా ఏదిరిస్తాం పోరాడుతాం ప్రతిపక్ష పార్టీగా తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిందిస్తాం, అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నా మాట గుర్తుపెట్టుకో రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది మా నాయకులు మంత్రి స్థాయిలో ఉంటారు ఆరోజు మళ్లీ నువ్వు వాళ్ళ కాళ్ల పట్టుకునే స్థాయికి వస్తావు గుర్తుపెట్టుకో రాసి పెట్టుకో అధికారం వచ్చిందని గతం మరిచి విర్రవీగితే తిరిగి అదే స్థానానికి రాక తప్పదు. ఇప్పటికైనా నీ స్థాయికి తగ్గట్టుగా ప్రవర్తించు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందిన ఎమ్మెల్యే గారి పైన ఎమ్మెల్సీ గారి పైన పిచ్చి కూతలు కూస్తే మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు నిన్ను రాజకీయంగా భూస్థాపితం చేసే రోజులు దగ్గర్లో ఉన్నాయి.

# మెడికల్ డిప్లొమా కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**-ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సుధా మాధురి**

**సంగారెడ్డి, డిసెంబర్ 4,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**



జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి రెండు సంవత్సరాల డిప్లమా కోర్సులైన డిప్లమా ఇన్ ఆప్తాల్మిక్ టెక్నాలజీ లో 24 సీట్లు, డిప్లమా ఇన్ మెడికల్ ఇమేజ్ టెక్నాలజీ లో 17 సీట్లు ఉన్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సుధా మాధురి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుకు ఈనెల 13 వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల వెబ్సైటు www. gmc sangareddy.org లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల లోపు ఫోన్ నెంబర్7382944897 లో సంపాదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# బీద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన జీఎంఆర్ ఫౌండేషన్




**కంగ్టి, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి)**

మండలంలోని బాన్స్ వాడ గ్రామానికి చెందిన చాకలి లక్ష్మయ్య గతకొన్ని రోజుల క్రితం బలవన్మరాణానికి పాల్పడడం జరిగింది. అప్పటి నుండి ఒంటరిగా జీవిస్తున్న అతని భార్య అంజమ్మ పరిస్థితిని తెలుసుకున్న జీఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుబ్బిడి మచ్చేందర్ ఆదేశాలతో ఫౌండేషన్ ప్రతినిధులు బుధవారం గ్రామానికి వచ్చి ఆమెకు ఓదార్చి నెలకు సరిపడ నిత్యావసర సరుకులు అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సాగర్ అనుముల తుకారం, సాయిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు

**జహీరాబాద్, డిసెంబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )**



బుధవారం వన్యప్రాణుల రక్షణ దినం సందర్భంగా జహీరాబాద్ అటవీశాఖ అర్బన్ ఫారెస్ట్ పార్కులో వనదర్శిని కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను అడవుల ప్రాముఖ్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక అటవీక్షేత్ర. అధికారిని సాలేహా ఫిరోజ్ అడవుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణ అంశాలపై విద్యార్థులకు వివరించారు. వనదర్శిని భాగంగా విద్యార్థులకు ప్రతిభ పాఠాలు, ఆటపాటలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆఫ్రోజ్ మేడం, బాలకృష్ణ రాజు, భవాని, ప్రిన్సిపాల్ టి కృష్ణారెడ్డి, శ్రీహరి, శీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్4

నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిట సునీత లక్ష్మారెడ్డి సహకారంతో కౌడిపల్లి గ్రామానికి చెందిన జోగిపేట రాజు గౌడ్ కి హస్పటల్ నిమిత్తం ఖర్చులకోసం 52,500 చెక్కును కౌడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి యువ నాయకులు పోల నవీన్ కుమార్ వారి కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో మంగళపర్తి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సారా ప్రతాప్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్



శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 04

శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో గల కస్తూర్బా గురుకుల పాఠశాలలో సందర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్,విద్యార్థులతో మాట్లాడారు, భోజన సదుపాయాల గురించి, నోట్బుక్స్ యూనిఫాం, వాటర్ సదుపాయాలు విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులతో ఉపాధ్యాయుల తో కలిసి భోజనం చేయడం జరిగింది, మరియు హాస్టల్లో సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది, సుదర్శన్ గౌడ్ మాట్లాడు ప్రిన్సిపాల్ మంజుల కొన్ని సమస్యలు మా దృష్టికి తీసుకురావడం జరిగింది అని వారు అన్నారు,వాటిని కూడా త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాంతురి రమేష్,కోడకంచి శ్రీనివాస గౌడ్, మాజి ఎంపీటీసీ జంగం వెంకటేష్,తిరుపతి రాథోడ్, నరసింహ చారి, శ్రీశైలం, నాగేష్, ప్రహ్లాద్ చారి,బద్దు నాయక్, పాండ్యా నాయక్,రాజు నాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

జహీరాబాద్, డిసెంబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను బార్ వైస్ ప్రెసిడెంట్ మానెన్న, ప్యానెల్ అడ్వకేట్లు రుద్రయ్య స్వామి, ముజహిద్ అలీ, సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. భవిత కేంద్రంలో విద్యార్థుల తో న్యాయ వాదులు ముచ్చటించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని, వీలైనంతవరకు సమస్యలపై స్పందించి తగిన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్, భవిత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకై పోలింగ్ స్టేషన్ల పరిశీలన

- పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎంపీడీవో నరేందర్ రెడ్డి
- మూడు రోజులుగా పోలింగ్ స్టేషన్ల జాబితాల సిద్ధం
- ఈనెల 17న ఎంపికైన తుది జాబితాల ప్రదర్శన

యాచారం, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి):

గ్రామ పంచాయతీల ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు రంగం సిద్ధం చేస్తున్నారు. గ్రామాల్లో ఆయా పాఠశాలల్లో నిర్ధారించబడిన పోలింగ్ స్టేషన్లను ఎంపీడీవో నరేందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. గత మూడు రోజుల నుంచి పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్ల పరిశీలనతో పాటు పోలింగ్ స్టేషన్ల జాబితాలను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ల వద్ద ఏర్పాటు చేయనున్న అన్ని వసతులను పరిశీలించామని పేర్కొన్నారు. ఎంపిక చేయబడిన పోలింగ్ స్టేషన్ల జాబితాల విషయమై ఈ నెల 6న కలెక్టర్ అనుమతి తీసుకొని ఈ నెల 7న ప్రదర్శనకు ఉంచునున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 7 నుంచి అభ్యంతరాలను స్వీకరించి ఈనెల 12న అన్ని రాజకీయ పార్టీల




నాయకులతో మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి జాబితాలను సవరించను న్నామన్నారు. సవరించిన జాబితాల విషయమై ఈనెల 16న కలెక్టర్ అనుమతి తీసుకొని ఈనెల 17న ఎంపిక చేయబడిన పోలింగ్ స్టేషన్ల తుది జాబితాలను ప్రదర్శనకు ఉంచనున్నట్లు స్పష్టం చేశారు.

# హైవే విస్తరణపై నాయకులు అధికారుల పొంతనలేని మాటలు

- అధికారులది ఓ మాట
- ప్రజా ప్రతినిధులది మరో మాట
- రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయా
- సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేష్

చేవెళ్ల డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):

బీజాపూర్ హైదరాబాద్ హైవే విస్తరణ పనులపై అధికారులు మాటలకు ప్రజాప్రతినిధులు మాటలకు పొంతన లేని మాటలు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చేలగటం ఆడుతున్నారని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్ అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో ఏర్పుల మల్లేష్ మాట్లాడుతూ... చేవెళ్ల మండల పరిధిలో మిర్జా గూడ ఆలూరు గేటు వద్ద ఆదివారం, సోమవారం జరిగిన రెండు ప్రమాదాలలో 6 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా ఎంత మంది ప్రయాణికుల ప్రాణాలు కోల్పోవాలి. ఈ రోడ్డు గుండా ప్రజాప్రతినిధులు నిత్యం ప్రయాణిస్తుంటారు. వారికి ఈ ప్రమాదాలు కంటికి కనిపించడంలేదా అని ప్రశ్నించారు. అధికారులు పనులు డిసెంబర్ 16 తరువాత



ప్రారంభం అవుతాయని ప్రజాప్రతినిధులు మాత్రం నిన్న పనులు ప్రారంభించినట్లు ప్రకటనలు చేస్తున్నారు.ప్రజాప్రతినిధులు రాజకీయం పక్కన పెట్టి రోడ్డు పనులు జరిగే విదంగా చర్యలు తీసుకువాలని సమతా సైనిక్ దళ్ డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచన పల్లి రామస్వామి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంచంద్రయ్య, జి. బీమయ్య, బి. శంకర్ పాల్గొన్నారు.

# వరి పంట ఐన తరువాత వరి కొయ్యలను కాల్చోద్దు

సిర్గాపూర్ డిసెంబర్ 04(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో అగ్రికల్చర్ ఏడిఏ నూతన్ కుమార్ బుధవారం సిర్గాపూర్ శివారులో రైతులతో మాట్లాడుతూ...కాల్చొద్దు కలియ దున్నలని, వరి పంట అయిపోయిన వెంటనే చాలామంది రైతులు వరి కొయ్యలను తగలబెడుతున్నారు. గత రెండు సంవత్సరాల నుండి ప్రతి గ్రామాలల్లో రైతులు వరి కోయ్యలను దహనం చేయటము గమనించి రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం వరి పంట వేసిన రైతులు కూలీలు దొరకక హార్వెస్టర్ల సహాయంతో వరి పంటను హార్వెస్ట్ చేస్తున్నారు. ఇలా చేసినప్పుడు ఎత్తుగా వరికోయ్యలను మిగులిస్తున్నారు. రైతులు తరువాత పంట వేసే క్రమంలో వీలుగా ఉండటానికి వరి కోయ్యలను తగలబెడుతూ ఉన్నారు. ఇలా చేయ్యడం వలన సేంద్రియ కర్బను తగ్గి భూమిలో సారము కోల్పోయి నిస్సారంగా మారిపోతున్నాయి. ఒకటన్ను వ్యర్థాలను తగలబెట్టడం వలన 60 కేజీల కార్బన్ మోనాక్సైడ్ పాటుగా 1400 కేజీల కార్బన్ డయాక్సైడ్ గాలిలో కలిసి వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. యంత్రాలు వరి పంటను 30 సెంటీమీటర్ల ఎత్తులో కోయ్యడం జరుగుతుందన్నారు. దీనితోపాటుగా వరి గడ్డి అక్కడే పడిపోతుంది. 50% గడ్డి పొలంలోనే ఉండి పోవటం జరుగుతుంది. పశువుల మేత కోసం వరి గడ్డిని కట్టలు కట్టే ప్రక్రియ సజావుగా సాగగా 50% గడ్డి పొలంలోనే మిగిలిపోతుంది. ఇల మిగిలిన గడ్డి ఎకరానికి రెండు టన్నుల గడ్డి పొలంలోనే మిగిలిపోతుంది. దీనిని రైతులు కాల్చడం జరుగుతుంది. రైతులు తదుపరి పంట కోసం సజావుగా సాగటానికి వరి కోయ్యలను ఇల భావిస్తూ తగలబెడుతున్నారు. ఇలా వరి కోయ్యలను తగలబెట్టడం వలన పక్కన పొలాలకు కూడా మంట అంటుకుంటుంది. ఇల నష్టము



జరగడమే కాకుండా రైతులు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తే ఢిల్లీలో కాలుష్యము విపరీతంగా పెరగడం పక్కనే ఉన్న పంజాబ్ హర్యానా రాష్ట్రాలలో రైతులు వరి పంట కోసిన తర్వాత తగలబెట్టడం ఢిల్లీలో కాలుష్యానికి నిదర్శనము. రైతులు గమనించి మన రాష్ట్రాలలో కూడా ఇదే తరహా కాలుష్యము ఏర్పడి నేలలో తేమ శాతం తగ్గి దిగుబడులపై ప్రభావము చూపుతోందని అన్నారు. వరి కోయ్యలను పంట కోసిన వెంటనే నెలలో ఉన్న తేమను ఉపయోగించుకుని దున్నడం వలన భూమిలో సేంద్రీయ గర్భణము పెరిగి నేలలో పగుళ్లు ఏర్పడే వర్షపు నీరు భూమిలో పటికి ఇంకడం తద్వారా భూమి పగుళ్లు జరగకుండా వీలు ఉంటుంది. ఇల చేయ్యడం వలన నేల కోతకు గురికాదు, తదుపరి పంట వేసే రైతులు సింగిల్ సూపర్ ఫాస్పేట్ 50 కేజీలు ఎకరానికి వేసి దున్నటం వలన త్వరగా 20 నుండి 25 రోజులలో కుళ్ళి నేలకు సేంద్రీయ గర్భణము పెరిగి దిగుబడి పెరగడం జరుగుతుంది. టన్ను వరి గడ్డి పెరగటానికి 6.2 కేజీల నత్రజని 1.1 కేజీల భాస్వరం 18.9 కేజీల పొటాషియంతో పాటుగా సూక్ష్మ పోషకాలు అవసరము. ఇల చేయ్యడం వలన తిరిగి నేలకు ఈ పోషకాలను అందించిన వారము పడుతుందన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందే...

**-సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విచారణ కమీషన్ కు వినతుల వెల్లువ**

**అందోలు, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి):**

ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందే అంటూ పలు ఎస్సీ సంఘాలు సంగారెడ్డి జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విచారణ కమీషన్ ముందు బుధవారం హజరై వర్గీకరణకు మద్దతుగా తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ వినతిపత్రాలు అందజేసారు. ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి అందోలు మండల అధ్యక్షుడు నక్క రవీందర్ ఆద్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ముందు వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ కు వర్గీకరణ పై తమ సంపూర్ణ మద్దతు లెలియజేస్తూ వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి అందోల్ మండల అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ.. వర్గీకరణ పై ఓ వర్గం వారు తమ అక్కసును వెల్లగక్కుతున్నారని ఇది సరికాదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా అందులో ఉన్న 59కులాల వారికి వారి వారి జనాభా



ప్రాతిపదికన రిజర్వేషన్లు అందుతాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడం అంటే ఎస్సీలలో ఆర్థికంగా వెనకబడిన వారి హక్కులను హరించడమే అవుతుంది. సమాజంలో ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఆ వర్గాల అభివృద్ధి సాధ్యపడుతుందనే అంబేద్కర్ ఆశయాలకు అనుగునంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని కోరుతూ సంగారెడ్డి కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విచారణ కమీషన్ కు వినతిపత్రం అందజేసినట్లు రవిందర్ తెలిపారు. కార్యక్రమంలో నక్క రజినీకాంత్, పయ్య యాదయ్య, పయ్య ప్రశాంత్, చిలపల్లి యాదయ్య, పందుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలుతీసుకుంటాం

**-మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి.**

**కొల్చారం ( ప్రజా జ్యోతి )డిసెంబర్ 04**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మెదక్ రూరల్ సిఐ రాజ శేఖర్ రెడ్డి అన్నారు. కొల్చారం పోలీస్ స్టేషన్ ను బుధవారం నాడు సీఐ రాజశేఖర్ రెడ్డి సందర్శించి రికార్డులు పరిశీలించారు .ఈ సందర్భంగా సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి 765 డి పైన తరచుగా జరిగే ప్రమాదా ప్రాంతాలైన కిష్టాపూర్, కొల్చారం, లోతు వాగు ప్రాంతాలను రోడ్డు భద్రతా వారితో పరిశీలించడం జరుగుతుందని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కొల్చారం - కౌడిపల్లి మధ్యలో లోతు వాగు ప్రాంతంలో మూలమలుపుల వద్ద పిచ్చి మొక్కలను తొలగించి వాహనదారులకు రోడ్డు క్లియర్ గా ఏర్పడే విధంగా చేయిస్తామన్నారు వాహనదారులు మూల మలుపుల వద్ద గ్రామాల స్టేజీల వద్ద వేగాన్ని తగ్గించుకొని పాదచారులను ఇతర వాహనదారులను పరిశీలించి నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. వాహనదారులు తమ గమ్యాన్ని చేరుకునే విధంగా నెమ్మదిగా వెళ్లాలని



అప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. ఏడుపాయల వన దుర్గామాత దర్శనానికి వచ్చిన భక్తులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరును పరిశీలిస్తామని అన్నారు. ఆయన వెంట ఎస్సై మహమ్మద్ గౌస్, ఏఎస్ఐ తారా సింగ్, ఏ ఎస్ ఐ వాణి , హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిబ్బంది ప్రభాకర్, మహేష్, దయానంద్, శేఖర్, సౌందర్య, స్వప్న రాణి , యాదమ్మ, తదితర సిబ్బంది ఉన్నారు.

# నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో ట్రెక్కింగ్

**-మెదక్ పోచారం అభయారణ్యంలో విద్యార్థులకు అవగాహన డీఎఫ్ఓ ఎం. జోజీ**

**మెదక్ నర్సాపూర్ (ప్రజాజ్యోతి )**



మెదక్ జిల్లా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో డీఎఫ్ఓ ఎం. జోజీ ఆధ్వర్యంలో బుధవారం ఇంజనీరింగ్ విద్యార్థులు ట్రెక్కింగ్ నిర్వహించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో నాలుగో రోజులో భాగంగా బీవీఆర్ఐటీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు, అక్షర పాఠశాల విద్యార్థులతో సైక్లింగ్, ట్రెక్కింగ్ నిర్వహించారు. నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్, నర్సాపూర్ రేంజ్ సిబ్బంది సమక్షంలో అటవీ ప్రాంతం, ఇతర అటవీ కార్యకలాపాలలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, మంటల నివారణ ప్రాముఖ్యత గురించి వివరించారు. పోచారం డిబిసిలో వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం -2024 సందర్భంగా మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, పక్షుల పరిశీలన, వనదర్శిని, డిజిటల్ ఆవిష్కరణల గురించి వివరించారు.ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ జోజి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకల్లో బాగంగా నేడు అటవీశాఖ శాఖ కార్యక్రమాలు నిర్వహించాలన్న ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకలు దిగ్విజయంగా నిర్వహిస్తు న్నామని తెలిపారు. 9వ తేది వరకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో . ఎఫ్ఆర్ఓ ఏ.మనోజ్ కుమార్, ఎఫ్ఎస్ఓ ఎ.ప్రవంతి, బీట్ ఆఫీసర్లు రాము, ప్రియాంక, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా రాఘవేంద

**జహీరాబాద్, డిసెంబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )**



ఝరాసంగం మండల్ పరిధిలోని యూత్ కాంగ్రెస్ ఎన్నిక గత కొన్ని రోజుల క్రితం నిర్వహించగా బుధవారం ఫలితాలు వెలువడ్డాయి. కుప్పా నగర్ గ్రామానికి చెందిన బి.రాఘవేంద్ర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికల భరిలో దిగిన నుండి తనకు వెన్నుదన్నుగా నిలిచిన మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతరావు పాటిల్, జిల్లా నాయకుడు ఉదయ్ శంకర్ పాటిల్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరియు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగు తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తాను అన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి



**శివ్వంపేట మండలం**

కొంతన్ పల్లి గ్రామంనికి చెందిన ఉప్పరి సుశీల కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందడం జరిగింది,విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి వారి సొంత నిధుల నుండి 5,000 రూపాయలు ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాయాలి యాదగిరి, పెంటం శేఖర్, జంగమ్ నర్సింలు, కుమ్మరి లక్ష్మయ్య, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహనా

**-అపరచిత వ్యక్తులకు ఓటీపీ, బ్యాంకు సందేశాలు చెప్పరాదు**

**-ఎస్సై వెంకట్ రెడ్డి**



**సిర్గాపూర్ డిసెంబర్ 04(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ఎస్సై వెంకట్ రెడ్డి సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ...సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తే ఓటీపీ, ఆధార్ కార్డు వివరాలు ఇవ్వవద్దని సూచించారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు కావాలని చెప్పి ఫోను చేసి మోసం చేస్తారని, అలాంటి అపరిచిత ఫోన్లకు స్పందించ కూడదన్నారు.అలాగే ఎవరైనా డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. ఎస్సై వెంకట్ రెడ్డి తో పాటు ట్రేనింగ్ ఎస్సైలు సంతోష్ కుమార్, సంపత్ కుమార్ సిబ్బంది మమత, తయ్యబా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చెప్పింది కొండంత.. చేసింది గోరంత..

-హామీలు ఘనం.. అమలు శూన్యం

-అప్పట్లో బిఆర్ఎస్ కాళేశ్వరం పేరుతో దోపిడీ చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ మూసీ పేరుతో దోపిడి

-6గ్యారంటీలు 66మోసాలంటూ గోదావరి ఫైర్

-కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలెక్కడంటూ ప్రభుత్వాన్ని నిలదీత



**అందోలు, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి):**

జోగిపేట మధ్యరంగం వద్ద బిజెపి ఏర్పాటు చేసిన భహిరంగ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు గోదావరి కాంగ్రెస్ చెప్పింది కొండంత.. చేసింది గోరంత.. అంటూ కాంగ్రెస్ హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం సాయంత్రం అందోల్ రంగనాథ స్వామి ఆలయం నుండి బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జోగిపేట మధ్యరంగం క్లాక్ టవర్ వద్ద భహిరంగ సభ నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి బురిడీ కొట్టించిందని, ఇచ్చిన హామీలను అమలు చేయటంలో చూపించాల్సిన చిత్తశుద్ది రాష్ట్ర సంపదను దోచుకోవడంలో చూపిస్తుందని ఎద్దేవా చేసారు. అప్పట్లో బిఆర్ఎస్ కాళేశ్వరం పేరుతో దోపిడీ చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ మూసీ పేరుతో దోపిడికి సిద్దమైందని అన్నారు. పెంచుతామన్న పింఛన్లు పెరగలేదని, ఆడపిల్లల పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఎవరికీ అందలేదన్నారు. ఉచిత ఆర్టీసీ ప్రయాణం హామీతో ఆగమైన ఆటో డ్రైవర్ అన్నలకు సంవత్సరానికి 12వేల సాయం ఊసే లేదని అన్నారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని, కౌలు రైతులకు ఇస్తామన్న 12వేలు ఎటుపోయినవి రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ చెప్పింది కొండంత చేసింది మాత్రం శూన్యం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో హామీల అమలుకు కొత్త ప్రభుత్వానికి తగు సమయం ఇవ్వాలనే ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ ఏడాది పాటు ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నించలేదని అన్నారు. హామీలు అమలుకు తగినంత సమయం దొరికినా ప్రభుత్వం విఫలం అయిందని, ఇకపై మీరు ఇచ్చిన అబద్ధపు హామీల అమలుపై అడుగడుగునా నిలదీస్తూ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతామని అన్నారు. గురుకుల పాఠశాలలో పురుగుల అన్నం పెడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ని, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్, మండల అధ్యక్షులు శివచందర్, పండరి, నాయకులు నవీన్, అనిల్, వెంకటేశం, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పేరుతో ప్రజలను నయవంచన చేసింది కాంగ్రెస్

-వంద రోజుల్లో అమలు పరుస్తామన్న హామీలు ఏమయ్యాయి

-బిజెపి నేత జాతీయ నీతి కమిషన్ సభ్యుడు టి ఆచారి




**జడ్చర్ల డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)**

ప్రజా పాలన పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను అమలు పరచకుండా ప్రజలను నయవంచనకు గురి చేసిందని ఏడాది కాలంలో పాలమూరు బిడ్డగా జిల్లాకు ఏమి చేయకుండా పాలమూరు జిల్లాలో రైతు విజయోత్స సభ నిర్వహించి అసత్యపు ప్రచారాలు చేశారని రాష్ట్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనలో అబద్దాలు మోసాలతో ముందుకు సాగుతోందని అందుకు నిరసనగా జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించింది. కాంగ్రెస్ పార్టీ పాలన ఏడాది పూర్తికావస్తున్నా ప్రజలను అబద్దాలు మోసాలతో మభ్యపెడుతోందని అందుకు నిరసనగా బుధవారం జడ్చర్ల పట్టణంలోని నేతాజీ చౌరస్తా వద్ద బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ ఆధ్వర్యంలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు టి ఆచారి బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాల త్రిపుర సుందరి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులు ,ఊచకోతలపై వారు మౌనం పాటించారు. అనంతరం సభను ఉద్దేశించి టి ఆచారి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనలో అడుగడుగున అబద్దాలు మోసాలతో ప్రజలను మభ్యపెడుతూ ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయిన పాలమూరు జిల్లాలో నాడు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు దివంగత రాజశేఖర్ రెడ్డి ప్రారంభిస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లపాటు బొంద పెట్టిందని కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏడాదికాలంగా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిచిపోయాయని కల్వకుర్తి పైన ముఖ్యమంత్రికి ప్రేమ ఉంటే సంవత్సరం పాటు కాలయాపన ఎందుకు చేసావ్ అంటూ ఆయన మండిపడ్డారు. పాలమూరు జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒరగబెట్టింది ఏమీ లేదని జిల్లాకు చెందిన మంత్రి జూపల్లి జాడ కూడా కనిపించడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఏడాది కాలం పాటు 6 గ్యారంటీలు 66 మోసాలు చేశారని ఇచ్చిన హామీల్లో మహిళలకు మహాలక్ష్మి పథకం 4000 పింఛను వికలాంగులకు 6000 పెన్షన్ రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల జాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులనే అమలు చేస్తామని చెప్పి వాటిని తుంగల తొక్కారని అన్నారు స్థానిక ఎమ్మెల్యే జడ్చర్ల నియోజకవర్గం లో బెల్ట్ షాపులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటానని చెప్పి మాట తప్పారని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో 20 30 బెల్ట్ షాపులు నడుస్తున్నాయని నియోజకవర్గంలోని కొత్తపల్లి అల్వాన్ పల్లి నుండి అక్రమ ఇసుక విదేచ్చగా కొనసాగుతున్న స్థానిక ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా పాటించాల్సిందని లేదంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఇకనైనా కాంగ్రెస్ పార్టీ అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్ బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొంగలి శ్రీకాంత్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి కౌన్సిలర్ లలిత బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాపోతుల శ్రీనివాసులు శ్యాంసుందర్ రెడ్డి లక్ష్మారెడ్డి శ్యామల నాగరాజు శ్రీనాథ్ కావలి నరేందర్ వడ్డే ఆంజనేయులు నరసింహులు వెంకటి కృష్ణా భాయి వేణు గోపాల్ బిజెపి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావంతో అంతా సంతృప్తి

-శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి...



**కొల్చారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 4 :**

ఆధ్యాత్మిక భావంతో అంతా సంతృప్తి కలుగుతుందని ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలని మెదక్ జిల్లా రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. బుధవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం శివాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసే షెడ్డు నిర్మాణం స్థలాన్ని మాధవానంద సరస్వతి స్వామి పరిశీలించారు . ప్రతి ఒక్కరు భక్తి భావంతో గుడికి వెళ్లాలని గుడికి వెళ్ళినప్పుడు భగవంతుని దర్శించుకుంటే ఎంతో మనశ్శాంతి కలుగుతుందని అన్నారు. యువతలో భక్తి భావం పెంపొందేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ప్రకాష్ పంతులు, జూలకంటి సంగమేశ్వర్, (కండక్టర్) జూలకంటి నాగేందర్, కరెంటు రాజా గౌడ్, కమ్మరి దశరథం, రాజిరెడ్డి, బొజ్జ వీరేశం, బొజ్జ వెంకటరమణ, ఆరుగొండ అశోక్, ఆనంద్, ఆకుల సిద్దిరాములు, చింతల రామానుజం, పెద్దాపురం అశోక్, తదితర భక్త బృందం స్వామి శిష్యులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠకుల సౌకర్యమే లక్ష్యం

-సంఖ్యను పెంచే విధంగా అన్ని రకాల గ్రంథాలను అందుబాటులో ఉంచుతాం

-గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి ):**

గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి కొల్చారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయం లో పాఠకుల సంఖ్య తగ్గిపోవడానికి గల కారణాలను గ్రంథాలయ సిబ్బందిని అక్కడున్న పాఠకులను అడగడంతో గ్రంథాలయంలో తెలుగు దినపత్రికలు మాత్రమే ఉంటున్నాయని వీటితోపాటు ఆంగ్ల దినపత్రిక కూడా గ్రంథాలయం కు వచ్చే విధంగా చూడాలని అంతేకాక పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కొరకు పలు పోటీ పరీక్షల గ్రంథాలను అందుబాటులో ఉంచే విధంగా చూడాలని పలు పాఠ్యాంశాలకు సంబంధించిన కఠినమైన పదాల అర్థాలు తెలుసు కోవడానికి నిఘంటువులను ఉండేవిధంగా చూడాలని గ్రంథాలయ చైర్మన్ సంస్థ సుహాసిని రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని రకాల వసతులు ఉన్నాయని పాఠకుల సంఖ్య పెరిగే విధంగా అన్ని రకాల గ్రంథాలను అందుబాటులో ఉంచుతామని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత కొరకు పోటీ పరీక్షలకు సంబంధించిన గ్రంథాలతో పాటు ఆంగ్ల దినపత్రికను కూడా అందుబాటులో ఉంచే విధంగా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, చింతల బాలరాజ్, ఆశన్నగారి శ్రీశైలం, శంకర్, ఆయుబ్, గడ్డం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు చెక్ పోస్టులలో ఏసీబీ అధికారుల దాడులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 04:

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం మనోపాడు మండలం చెక్ పోస్ట్ లో మంగళవారం రాత్రి 8 గంటల నుండి బుధవారం ఉదయం 11 గంటల వరకు తనిఖీ చేయగా రూ.29,200 స్వాధీనం చేసుకున్నట్లు తెలపడం జరిగింది. అనంతరం ఏఎంఐ రమేష్.అమృత వర్షిని. కానిస్టేబుల్ వెంకట్ రెడ్డిని. హెూంగార్డ్ గోవిందును ఏసీబీ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలపడం జరిగింది. వేలాది వాహనాలు ఎప్పుడు రద్దుగా ఉన్నటువంటి చెక్ పోస్ట్ దగ్గర ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో చెక్ పోస్ట్ అంతా నిర్మాణుష్యంగా మారడం జరిగింది.హైదరాబాద్:ఏసీబీ అధికారులు బుధవారం రాష్ట్ర సరిహద్దులో ఉన్న 3 ప్రధాన చెక్ పోస్టులను తనిఖీలు చేశారు.మొత్తం 7 టీంలు ఈ తనిఖీల్లో పాల్గొని చెక్ పోస్ట్ సిబ్బంది,అధికారుల వద్ద లెక్కకు రాని వేలాది రూపాయలను స్వాధీనం చేసుకున్నారు ఈమూడు చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది పై ఫిర్యాదులు రావడంతో ఏసీబీ అధికారులు ఈ




సోదాలు జరిపారు. భోరాజ్ చెక్ పోస్ట్ నుంచి రూ.62,500,విష్ణుపురం నల్గొండ రూ.86,600, నగదును అక్కడ పనిచేస్తున్న సిబ్బంది నుంచి స్వాధీనం చేసుకున్నారు.సోదాల్లో బయట పడ్డ లోపాలు, నిబంధనలకు విరుద్ధంగా చెక్ పోస్ట్ సిబ్బంది విధుల పై ప్రభుత్వానికి నివేదికను ఇచ్చి చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు ఏసీబీ అధికారులు ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థమయ్యే రీతిలో బోధించాలి

**-బోయిన్ పల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన**
**-జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

జడ్చర్ల డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)

నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం బోయిని పల్లి జడ్.పి.ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ మధ్యాహ్న భోజనం,పాఠశాల పరిసరాలు పరిశీలించారు.బియ్యం,ఆహార పదార్థాలు పరిశీలించారు.మధ్యాహ్న భోజనం నాణ్యత గా అందించాలని,ఎటువంటి ఫిర్యా దులు రానివ్వద్దని సూచించారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రం గా ఉంచాలని ఆదేశించారు.8,9,10 వ తరగతి విద్యార్థులు,ఉపాధ్యాయుల తో జిల్లా కలెక్టర్ బోధన,పాఠ్యాంశాలు పై మాట్లాడి పాఠాలు చదివించారు.ఇంగ్లీష్ విషయం లో విద్యార్థులు సరిగా చదవ లేక పోవటం గమనించారు.ప్రతి రోజూ కొత్త పదాలు నేర్పించాలని, బాగా చదివించాలని,వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.



పాఠశాలకు సక్రమంగా హాజరు కాని విద్యార్థులను రెగ్యులర్ గా హాజరు అయ్యేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు ఆరోగ్యం,పరిశుభ్రత అలవాట్లపై అవగాహన కలిగించాలని అన్నారు.సర్వే డేటా ఎంట్రీ తనిఖీ మిడ్జిల్ ఎం.పి.డి. ఓ కార్యాలయం లో ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ని తనిఖీ చేశారు. ఎలాంటి తప్పులు దొరలకుండా గడువులోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.

# జోగులాంబ ఆలయాల విశిష్టతను పెంచేందుకు కృషి

**-పాలకమండలి చైర్మన్ బి.నాగేశ్వర్ రెడ్డి**

అలంపూర్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠమైన జోగులాంబ దేవి, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల విశిష్టతను పెంచే విధంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆలయ పాలకమండలి చైర్మన్ బి నాగేశ్వర్ రెడ్డి కోరారు. పాలకమండలి కొలువుదీరిన తర్వాత మొదటిసారి చైర్మన్ కార్యాలయంలో పాలకమండలి సభ్యులతో కలిసి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో పనిచేసే అర్చకులు, సిబ్బంది ఎవరైనా ఇతర ప్రాంతాల్లో తప్పు చేస్తే దానిని ఆలయాలకు ఆపాదించవద్దని, అగౌరవపరిచే విధంగా మాట్లాడ వద్దు అని ప్రజలను కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే పాలకమండలి దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఎక్కడో జరిగిన సంఘటనపై ఇక్కడ మాట్లాడుకోవడం ఎందుకని, ఆలయాల ప్రతిష్టను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఏపీలో జరిగిన



సంఘటనపై ఆలయం తరపున నివేదికను పంపడం జరిగింది అన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు స్వామివారి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించేందుకు పాలకమండలి కృషి చేస్తుందని, ఆలయాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని చైర్మన్ కోరారు. సమావేశంలో పాలకమండలి సభ్యులు విశ్వనాథరెడ్డి, సరస్వతి, నాగ శిరోమణి, గోపాల్, వెంకటేష్, జగన్మోహన్ నాయుడు, జగన్ గౌడ్, హారిక తదితరులు ఉన్నారు.

# ఇటిక్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా విజయం సాధించిన రాజేష్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 04:

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా విజయం సాధించిన పెద్దదిన్నే గ్రామ వాసి సంకటి రాజేష్ కుమార్. రాజేష్ మాట్లాడుతూ,,ఈ విజయం నాకు రావడానికి గల కారణం నాకు వెన్నంటూ ఉంటూ నాకు సహాయ సహకారాలు చేస్తూ ముందుకు నడిపించినటువంటి అలంపూర్ యువ నాయకుడు కేఎం ఎస్.శ్రావణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదములు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మమ్ముల్ని నమ్మి కాంగ్రెస్ పార్టీ నుండి మండల స్థాయిలో అవకాశం కలిపించి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.



## ఉమామహేశ్వర క్షేత్రానికి కొనసాగుతున్న విరాళాలు

**-అన్నదాన నీ కై 25 వేల రూపాయలు అందజేసిన మార్కెట్ వైస్ చైర్మన్**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

శ్రీశైల ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రానికి అన్నదానానికై విరాళాల వెల్లువ కొనసాగుతుంది. ఇదిలా ఉండగా బుధవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పండిత్ రావు ఉమామహేశ్వర క్షేత్రంలో దర్శించి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఆలయ ఈవో అర్చకులు సిబ్బంది పండిత్ రావుకి ఘనంగా సత్కరించారు. తదనంతరం నిత్య అన్నదానానికై పండిత్ రావు 25 వేల రూపాయలను ఆలయ సిబ్బందికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమామహేశ్వర క్షేత్రం దిన దినాన ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ సతీష్ రామకృష్ణ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ గా షకీల్



జడ్చర్ల డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)

యూత్ కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా బుధవారం రోజు జడ్చర్ల పట్టణంలోని యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ గా ఎండి షకీల్ తో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ ఇంతియాజ్ లు గెలుపొందారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఎండి షకీల్ కు 1166 ఓట్ల మెజారిటీతో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ ఇంతియాజ్ కు 4040 ఓట్ల మెజారిటీతో సమీప అభ్యర్థి నుండి గెలుపొందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జడ్చర్ల టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ మినహా జుద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గెలుపొందిన అభ్యర్థులు మాట్లాడుతూ ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశ మిచ్చిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారు మన పైన నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మహమ్మద్,మహబూబ్, హిదయత్, యం డి జునైద్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**కల్వకుర్తి, డిసెంబర్ 4 ( ప్రజా జ్యోతి ) :**

రైతు సంక్షేమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని టూరిజం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్న మార్కెట్ యార్డ్ పాలకమండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టూరిజం, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి లు హాజరయ్యారు. జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సమక్షంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలుగా వావిళ్ళ మనీలా సంజీవ్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా పండిత్ రావులతో పాటు 12 మంది సభ్యులతో జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చిందన్నారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న అర్హత ఉన్న కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో రైతులు ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారని మంత్రి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను శక్తి వంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు. కేసీఆర్ 10 సంవత్సరాల్లో 7 లక్షల కోట్ల అప్పు చేశారనీ వాటికి వడ్డీలను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. మహిళకు ఉచితంగా బస్సు, 500 గ్యాస్, 200 యునిట్ కరెంట్ లాంటి హామీలు అమలు చేస్తున్నామరు. మార్కెట్ యాడ్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకమండలి సభ్యులు ఎలాంటి అవినీతికి తావు లేకుండా రైతుల సంక్షేమానికి కృషి చేయాలి అన్నారు.ఎమ్మెల్యే



కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధియే తన ప్రధాన లక్ష్య మని, నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరును అందించడం తన కల అన్నారు. నియోజకవర్గంలోని నాగిళ్ల వరకు సాగునీరు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి సీసీ రోడ్డు అండ్ బీటీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబల్ రోడ్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం సహకారంతో ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను శాయ శక్తుల కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, వెల్దండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కౌన్సిలర్లు బాలునాయక్, హనుమాన్ నాయక్, గోరటి శ్రీనివాసులు, ఎజాస్,కాంగ్రెస్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్,వెంకట యాదవ్,గురవయ్య,లాలు యాదవ్,రాములుకార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుల దురహంకార హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య**

**- అగ్రకుల దురహంకారమే ఇందుకు నిదర్శనం**

**యాచారం, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి):**



కుల దురహంకార హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. రాయపోల్ కు చెందిన నాగమణి కానిస్టేబుల్ దళితుడిని వివాహం చేసుకుందని దీంతో హత్యకు పాల్పడడం అగ్రకుల దురహంకారమే ఇందుకు నిదర్శనం అన్నారు. స్వాతంత్రం సిద్ధించి 70 ఏళ్ళు అవుతున్న దురహంకార ఘాతుకాలు జరుగుతూనే ఉన్నాయని 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో దేశం అన్ని రంగాల్లో ముందుకెళ్తుంటే ఇంకా కుల దురహంకార ధోరణితో హత్యలు జరగడం ముమ్మాటికీ సిగ్గుచేటు అన్నారు. గ్రామాల్లో కులం పేరుతో అవమానాలు, అమానుషాలు, అఘాయిత్యాలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి అమానవీయ ఘాతుకాలు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

## చేవెళ్ల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా కార్తీక్ రెడ్డి

**చేవెళ్ల డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):**



చేవెళ్ల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కార్తీక్ రెడ్డి విజయం సాధించారు. చేవెళ్ల మండలం పలుగుట్ట గ్రామానికి చెందిన మల్గారి కార్తీక్ రెడ్డి వెయ్యి ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో నాకోసం కష్టపడ్డ అన్నలకు తమ్ముళ్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఓటు వేసి నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నా గెలుపు వెంట ఉన్న సభ్యులందరి ప్రేమ అభిమానం ఎప్పుడు ఇలాగే ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని విద్యార్థుల సమస్యల పట్ల పోరాటం చేస్తానన్నారు.

## మోమిన్ పెట్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నిక



**మోమిన్ పెట్ నవంబర్4 (ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర లో వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుభాష్ గారికి కేక్ కట్ చేసి పూలమాలలు వేసి శాలువతో సన్మానించడం జరిగిందని పార్టీ నాయకులు బుధవారం పార్టీ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుభాష్ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు ఏ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలి



**-డిఇఓ ఎ.రమేష్ కుమార్**

**కల్వకుర్తి, డిసెంబర్ 4( ప్రజా జ్యోతి):**

ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా నూతన డీఈఓ ఎ.రమేష్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్న తొలిరోజు బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.పదవ తరగతి సిలబస్, ఫలితాల పెంపు, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర వాటిపై ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. పాఠశాల వసతులు తదితర వివరాలపై ఉపాధ్యాయులతో సమీక్షించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో అర్థవంతంగా



విద్యాబోధన చేసి 100% ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలో గణిత సబ్జెక్ట్ లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, గణిత సబ్జెక్ట్ ను డిఇఓ బోధించారు.గణితంలో పలువురు విద్యార్థుల సందేహాలను డిఇఓ నివృత్తి చేశారు జిల్లాలో ఎవరైనా ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయపాలన పాటించకుండా, పాఠశాలలకు అనధికారికంగా విధులకు దుమ్మా కొడితే శాఖ పరమైనచర్యలు తప్పవన్నారు. డీఈఓ వెంట ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# పెట్రోల్ బంకు నిర్మాణానికి ఎస్పీ కృషి అభినందనీయం





**-కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా పోలీసుల సంక్షేమానికి, పెట్రోల్ పంపు నిర్మాణానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అవసరమైన నిధులను వనరులను సమకూరుస్తూ పోలీస్ శాఖకు కృషి చేస్తూ ,పెద్దపీట వేస్తున్నారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ స్థలంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన పోలీసు సంక్షేమ పెట్రోల్ బ్యాంకును బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సికింద్రాబాద్ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ సంస్థ డియం సుదీప్త మిశ్రా, అదనపు ఎస్పీల లతో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పోలీసుల సంక్షేమ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పెంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.పోలీసు సంక్షేమానికి కొద్ది మొత్తంలో మాత్రమే నిధులు మంజూరు కావడంతో, జిల్లా పోలీసు శాఖను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కొన్ని వాణిజ్య నిర్మాణాలు చేపట్టి, వచ్చిన ఆదాయంను పోలీసు సంక్షేమానికి అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు అవసరమైన వనరులు, సదుపాయాలను కల్పించడంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు.పెట్రోల్ పంప్ ఏర్పాటుకు కొద్ది రోజుల్లోనే అవసరమైన మంజూరుకు పలు రకాల సమస్యలు ఉన్నప్పటికీ ఎస్పీ ప్రత్యేక చొరవతోనే వేగవంతంగా పోలీసుల సంక్షేమ పెట్రోల్ పంపు అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ అన్నారు ప్రజలకు పోలీసు వాహనాలకు నాణ్యమైన పెట్రోలు పోలీసు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దరఖాస్తు చేయగా, ఎస్పీ చొరవతో త్వరితగతిన రాష్ట్రస్థాయి నుండి అనుమతి లభించిందన్నారు. ఐఓసీఎల్ వారు పోలీసు స్థలంలో అత్యాధునిక సౌకర్యాలతో పెట్రోల్ బంకు నిర్మాణం చేపట్టి, నాణ్యమైన డీజిల్, పెట్రోలును పోలీసు వాహనాలకు, ప్రజలకు అందిస్తూ, తద్వారా వచ్చిన ఆదాయాన్ని పోలీసుల సంక్షేమానికి వినియోగించేందుకు వెసలు బాటు ఉంటుందన్నారు. పోలీసుల సంక్షేమంతో పాటు పోలీసుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఇటీవలే పోలీసుల సంక్షేమ ఆసుపత్రిని ప్రారంభించి, పోలీసుల వారి కుటుంబాల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించిన విషయాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ..అనుమతులు తదితర వసతులను ఏర్పాటు చేసేందుకు అదనపు ఎస్పీ భరత్ కుమార్ కృషి చేశారని, అందుకు ఆయనను ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు.ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని అందించి ప్రజల మన్నులతో దినదిన అభివృద్ధికి కృషి చేయాలని పోలీసు సంక్షేమానికి పాటుపడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. అందరి మన్ననలతో పెట్రోల్ పంపు మరింత అభివృద్ధి చెందాలని ఎస్పీ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.పెట్రోల్ బంకు నిర్మాణంకు అనుమతులు త్వరితగతిన తీసుకురావడానికి కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఐఓసీఎల్ సికింద్రాబాద్ డీజీఎం సుదీప్త మిశ్రా మాట్లాడుతూ.... పోలీసుశాఖకు అన్ని విధాలు సహాయ, సహకారాలను అందించి, అత్యాధునిక సౌకర్యాలతో పెట్రోల్ బంక్ ను తక్కువ వ్యవధిలోనే నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడంజరిగిందన్నారు. అందుకు కృషి చేసిన పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు పెట్రోల్ పంప్ ప్రారంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఐఓసిఎల్ పెట్రోలు పంపును కలెక్టర్, జిల్లా ఎస్పీ అధికారులు ప్రారంభించారు. ఆధునీకా క్యాషియర్ గదిని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రారంభించారు.అనంతరం మొదటగా ఎస్పీ అధికారిక వాహనానికి వెయ్యి రూపాయల డీజిల్, కలెక్టర్ అధికారిక వాహనానికి వెయ్యి రూపాయల డీజిల్ ను తమ తమ సొంత నిధులతో వేయించి పెట్రోల్, డీజిల్ అమ్మకాలను ప్రారంభించారు.ఇండియన్ పోస్టర్లను ప్రారంభించారు. అనంతరం ఇండియన్ ఆయిల్ సంస్థ నుండి కలెక్టర్ ఎస్పీ అదనపు ఎస్పీలకు ప్రత్యేక మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రామేశ్వర్, భరత్ కుమార్, ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు, డీఎస్పీలు, సిఐలు ఎస్సైలు, పోలీసు అధికారులు, సిబ్బంది, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం తొందరలోనే పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)**




నియోజకవర్గంలో బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి దగ్గర 150 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తున్నామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. బుధవారం బాలానగర్ మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాల ద్వారా ఎంతోమంది నిరుపేద కుటుంబాల విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందుతుందని అన్నారు.తన హయాంలో జడ్చర్ల నియోజకవర్గంలో 80 శాతం రోడ్లు పూర్తి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని 32 వేల మంది రైతులకు మొత్తంగా 250 కోట్లు రుణమాఫీ అయ్యిందని అన్నారు. బాలానగర్ నుండి గంగాపూర్ వరకు రూ.56 కోట్లతో చేపట్టిన డబుల్ రోడ్డు పనులు చురుకుగా కొనసాగుతున్నాయని అన్నారు.జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా ఉండేలా చూస్తానని అన్నారు. ఈరోజు బాలానగర్ మండలంలో మొత్తంగా 20 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బాలనగర్ మండలానికి 5 సబ్ స్టేషన్లు శాంక్షన్ అయితే తాను గెలిచిన మొదటి సంవత్సరంలోనే 3 సబ్ సబ్ స్టేషన్ లను శాంక్షన్ చేయించానని అన్నారు. గత ప్రభుత్వ పాలన పదేళ్లలో రోడ్లకు 90 కోట్లు మంజూరు చేస్తే తా గెలిచిన సంవత్సరంలోనే 153 కోట్లు మంజూరు చేశానని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పలు శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాభ్యాస ప్రయాణం సర్టిఫికెట్స్ అందజేసిన డిఇఓ



**పరిగి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి):**

పూడూర్ మండలంలో ఎంపికైన పిఎస్ కంకల్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్ఏఎస్ పరీక్షను బుధవారం జిల్లా విద్యాధికారిని రేణుకా దేవి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిని రేణుకా దేవి తో శిక్షణ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకి ఎఫ్ ఎల్ ఎన్ కార్యాచరణ పుస్తకం 2 విద్యార్థులకి నా విద్యాభ్యాస ప్రయాణం సర్టిఫికెట్స్ ని డిఇఓ రేణుకా దేవి చేతుల మీదగా విద్యార్థులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సాయి రెడ్డి, ఏఎమ్ఓ రమస్థ కాంప్లెక్స్ హెచ్ఎం పుష్ప, పిఎస్ హెచ్ఎం లక్ష్మణ్, సిఆర్పి గాలయ్య జంగయ్య, తోపాటు శిక్షణ ఫౌండేషన్ మెంటర్స్ రాకేష్ అఖిల తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**పరిగి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి):**

పరిగి మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి యం. గోపాల్ అధ్యక్షతన డిసెంబర్ 3 న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి తహసీల్దార్ ఆనంద్ రావు, పరిగి ఎంపిడిఓ ఎంఏ కరీం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జయరాం పాల్గొని కార్యక్రమాన్ని ఉదేశించి మాట్లాడుతూ.. విద్యారులను తల్లిదండ్రులు ప్రేమగా వారి పట్ల బాధ్యతను కలిగి వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి వారి ప్రోత్సహించడానికి బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో భవత కేంద్రం ఉపాధ్యాయురాలు ఐఇఆర్పి జ్యోతి. స్పెషల్ ఎడ్యుకేటర్ మహేందర్ గౌడ్, సి ఆర్ పి లు చంద్రశేఖర్, శ్రీనివాస్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ నేషనల్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్ తో డాక్టర్ సంపత్ కుమార్

**తాండూర్ డిసెంబర్ 4 ప్రజాజ్యోతి :**

దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లిన బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సంపత్ కుమార్ ఢిల్లీ లోని నేషనల్ బిసి కమిషనర్ ఛాంబర్ లో బీసీ కమిషన్ నేషనల్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ నేషనల్ అధ్యక్షుడితో కలిసిన డాక్టర్ సంపత్ కుమార్ పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది. దేశ రాజధానిలో తెలుగు ప్రజలకు ఉన్న గౌరవాన్ని బీసీ కమిషన్ కార్యాలయంలో లభించినట్లు కనిపిస్తుంది. డాక్టర్ సంపత్ కుమార్ తో పాటు తాండూర్ ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ముజీబ్ ఖాన్ ఉన్నారు.

## ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించిన

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 04( ప్రజా జ్యోతి):**

ప్రతి నెల ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఇ వి ఎం ల స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. బుధవారము స్తానిక తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఇ వి ఏం ల స్ట్రాంగ్ రూమ్ దగ్గర పూర్తి బద్రత, పోలీస్ బందోబస్తు వీటన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చుట్టూ పరిసరాలను పరిశీలించి అక్కడున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. త్రాగు నీరు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలనీ సిబ్బందికి ఆదేశించారు. రిజిస్టర్ లను తనిఖీ చేసి రిజిస్టర్ లో సంతకాలు చేశారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగానాయక్, ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దారు లక్ష్మి నారాయణ , ఎన్నికల విబాగం నేహామత్ అలీ ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న పోలీసులు

**-వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్**

**తాండూర్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి :**



తాండూర్ మండలం ఖంజాపూర్ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ నెంబర్ ఏపీ 28 ఎడి 4914 నెంబర్ గల ట్రాక్టర్ కు ఉన్న ట్రాలీ నెంబర్ ఏపీ 27 ఎఫ్ 9802 ద్వారా ఇసుక తరలిస్తుండగా పట్టణ పోలీసులు పట్టుకున్నట్లు సీఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. ఇట్టి ట్రాక్టర్ ను చరణ్ అనే డ్రైవర్ తో పాటు , ట్రాక్టర్ యజమానిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఇట్టి వ్యక్తుల పైన కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బలహీన వర్గాల ప్రజలు చైతన్యమై దోపిడి ప్రభుత్వాలకు సమాధి కట్టాలి

**- ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):**

బలహీన వర్గాల ప్రజలు చైతన్యవంతమై ఈ దోపిడీ ప్రభుత్వాలకు సమాధి కట్టాలని ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ రవీందర్ అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ ఆఫీస్ దగ్గర ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని 3 కోట్ల మంది బీసీ, ఎస్టీ, ఎస్సీ,ఈబీసీ ప్రజలకు, అగ్రకుల పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సాధన కోసం 2వ రోజు నిరహార దీక్ష చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా బలహీన వర్గాల ప్రజలకు సమాధి కడుతుంది, కాబట్టి ప్రజలు ఈ దోపిడీ ప్రభుత్వాలకు సమాధి కట్టే యుద్ధానికి సిద్ధం కావాలని రవీందర్ మహారాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్, జిల్లా కో కన్వీనర్లు వెంకటేష్, మల్లికార్జున్ వివిధ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుణాల లక్ష్య సాధనకై బ్యాంకర్లు కృషి చేయాలి






**-యువతను ప్రోత్సహించాలి**

**-జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

రుణాల పంపిణీలో ఆయా రంగాలకు నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకించి పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపినారు . బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గత జూన్, సెప్టెంబర్ , త్రైమాసికంలో జిల్లా పనితీరును సమీక్షించడానికి సమావేశం నిర్వహించారు. 2024-25కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్షించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ బ్యాంకర్లు, ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, 100 శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వర్తింపజేసిన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ది పొందేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ , డిఆర్డిఏ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ దేవ సహాయం, డి ఆర్ డి ఎ పి డి చిన్న ఓబులేసు, డిపిఓ రామ్మోహన్ , ఎస్సీ సంక్షేమ అధికారి రాంలాల్, బీసీ సంక్షేమ శాఖ అధికారి కాజా నజీమ్ ఆలి ,లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, ఆయా బ్యాంకుల మేనేజర్లు మెప్మా, , డీఐసీ, కేవీఐసీ, ఆర్సీఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 4 ( ప్రజాజ్యోతి )**



అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కొహెడ గ్రామ ప్రాంతంలో అంతర్జాతీయ మార్కెట్ ఏర్పాటుకై ప్రకటన చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు వర్తకుల తో కలిసి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి.కోహెడ రెవెన్యూ పరిధిలో దాదాపు 250 ఎకరాలలో 2000 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ (పండ్లు..కూరగాయలు...డైరీ ఉత్పత్తులు) ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులు వర్తకులు పెద్ద ఎత్తున బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలబిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి తో కలసి మాట్లాడుతూ కొహెడ ప్రాంతంలో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ ఏర్పాటు చేసినందుకు ఈ ప్రాంత ప్రజలు రైతులు వర్తకులు ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటామని అన్నారు.గత ప్రభుత్వం మార్కెట్ ఏర్పాటు చేస్తామని కాలాయపన చేసి రైతులను వర్తకులను మోసం చేసిందని కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదని అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో అధునాతన మార్కెట్ నిర్మిస్తామని అన్నారు.మన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మార్కెట్ ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.రైతులకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.రైతు రుణమాఫీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వం దే అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ని బొందపెట్టి ఒక సంవత్సరం అయ్యిందని కెసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యాడని కేటీఆర్ హరీష్ రావు డ్రామా కంపెనీ మొదలు పెట్టి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.వీరికి ప్రజలు పార్లమెంట్ ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెట్టిన బుద్ధి రాలేదని అన్నారు.వీరి అడ్రస్ గల్లంతు కావడం కాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ డైరక్టర్లు బండి మధుసూదన్ రావు,జైపాల్ రెడ్డి, అంజయ్య,రఘుపతి రెడ్డ,గణేష్ నాయక్, నరసింహ, నవరాజ, గోవర్ధన్ రెడ్డి,వెంకట్ గుప్తా,ఇబ్రహీం,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఖుదావన్ పూర్ లో 8న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**పరిగి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివారని రాజ్యాంగం ప్రకారమే దేశం ప్రజలందరికీ హక్కులు బాధ్యతలు ఉన్నాయని రాజ్యాంగం ప్రకారము ప్రజలందరూ సమానులని ఆదేశ సూత్రాల అనుగుణంగానే పరిపాలన సాగాలని పరిగి మండల విద్యాధికారి ఏం గోపాల్, స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్నాపూర్ శ్రీనివాస్, అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విజ్ఞాన వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మూత్యప్ప, మంచన్పల్లి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయక్, జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ మాట్లాడుతూ.. పరిగి మండలంలోని ఖుదావన్ పూర్ గ్రామంలో ఈనెల 8 న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమము సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర గోడ పత్రికను మండల విద్యాధికారి ఆవిష్కరణ చేసి ఆయన



ఆశయాలను భావజాలాన్ని ప్రజలకు వివరింపజేసి చైతన్యవంతులుగా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుదాన్పూర్ ఉపాధ్యాయులు నర్సింలు, ఎండి ఉస్మాన్ అలీ, బుచ్చన్న, జాఫర్ పల్లి వెంకటయ్య, రామన్న, సాలెటి వెంకటే, శ్రావణ్, అనంత విద్యాసాగర్, ఎం.వి.ఎఫ్ రాములు, రాములు, బాలరాజ్, భీమయ్య, రాజన్న, నర్సింలు, సత్తయ్య , కృష్ణయ్య గ్రామ యువకులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణ పై విద్యార్థులు యువత దృష్టి సారించాలి

**– జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 4(ప్రజా జ్యోతి):**

అడవుల సంరక్షణ పై విద్యార్థులు, యువత దృష్టి కేంద్రీకరించాలని వికారాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు బుధవారం వికారాబాద్ జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో 300 మంది వివిధ పాఠశాలల విద్యార్థులతో అటవీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటగా జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయం నుంచి అడవిలోకి విద్యార్థులతో నేచర్ వాక్ నిర్వహించారు. అడవిలో అధికారులు విద్యార్థులకు రకరకాల చెట్లను చూపిస్తూ వాటి వల్ల ఉండే ఉపయోగాలు, చెట్ల పెంపకం, చెట్లు లేకపోవడం వల్ల జరిగే నష్టాలు, అడవుల సంరక్షణ తోపాటు చెట్లు పెంచే విధానాలు క్షుణ్ణంగా వివరించారు. పెరుగుతన్న జనాభా దృష్ట్యా భారత దేశం లో అడవుల సంరక్షణపై విద్యార్థులు, యువత దృష్టి కేంద్రీకరించాలని జిల్లా అటవీశాఖ అధికారి అన్నారు. అదేవిధంగా విద్యార్థులతో అధికారులు ముఖాముఖి నిర్వహించి వాళ్ళు ఏం



తెలుసుకున్నారు అని అడిగి తెలుసుకోవడం, దీనికి విద్యార్థులు ఎంతో చురుగ్గా సమాధానాలు ఇవ్వడం జరిగింది. అనంతగిరి అడవుల యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ చెట్ల పెంపకానికి అడవుల సంరక్షణకు వివిధ సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ అటవీ క్షేత్ర అధికారి కే శ్యామ్ కుమార్ , ధారూర్ అటవీ క్షేత్ర అధికారి బి. రాజేందర్ , వివిధ పాఠశాల అధ్యాపకులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ ముసుగులో నామినేట్ పదవుల కోసం పాకులాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**

**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాలను ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష ను కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం సరైంది కాదని చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించకుండా ప్రభుత్వం, స్థానిక నాయకులు లోపాయి కారీగా ఏకమై అధికార కాంగ్రెస్ పార్టీ జేఏసీ పేరుతో కాలయాపన చేయడానికే నామినేట్ పదవుల పొందడానికే పాకులాడుతున్నారు తప్పా రెవెన్యూ డివిజన్ సాధన కోసం కాదని వారు వ్యవహరించే తీరులో అర్థమవుతున్నదని దీనిని చేర్యాల ప్రాంత ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు ఎండగట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రోజున చేర్యాల సిపిఎం కార్యాలయంలో శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన చేర్యాల ప్రాంత జిల్లా కమిటీ సభ్యుల, మండల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష ను నీరుగార్చే విధంగా అధికార కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నదని ఎన్నికలలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాన్ని మరిచిపోయి వ్యవహరించడం సరైంది కాదని దీనికి తోడు ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు ఇదే అదునుగా తీసుకొని అధికార పార్టీ జేఏసీగా ఏర్పడి ఎవరికి వారు తమ సొంత ప్రయోజనం కాపాడుకోవడం కోసం రాబోయే రోజుల్లో నామినేట్ పదవులను పొందే స్వార్థ బుద్ధి తో వ్యవహరించుతున్నారు తప్పా రెవెన్యూ డివిజన్ సాధించాలని చిత్తశుద్ధితో కాదని అర్థమవుతున్నదని చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించే అంశంలో




సిపిఎం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రతిపక్ష పార్టీలు కలిసి రావాలని పైరవీలతో రెవెన్యూ డివిజన్ ఎప్పుడు సాధించుకోలేమని ఇందుకు ప్రతిపక్ష పార్టీల తో, ప్రజా సంఘాలతో ఉమ్మడి పోరాటమే మార్గమని ఈ పోరాటాల్లో ప్రతిపక్ష పార్టీలు ప్రజలు ప్రజాసంఘాలు చేర్యాల ప్రాంతం మేధావులు కలిసి రావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బద్దిపడిగా కృష్ణారెడ్డి, ఆత్తిని శారద, దాసరి ప్రశాంత్, సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, కొమరవెల్లి మండల కార్యదర్శి తాడూరు రవీందర్, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ ఫిల్టర్ ఎల్ఈడి టీవీ వాటర్ బాటిల్స్ అందజేత



**నంగునూరు ప్రజాజ్యోతి :**

తిమ్మాయపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు కీర్తిశేషులు చల్లారం బాలవ్వ జ్ఞాపకార్థం వారి కుమారులు చల్లారం పద్మా రెడ్డి చల్లారం సుధాకర్ రెడ్డి వాటర్ ఫిల్టర్, ఎల్ఈడి టీవీ, పిల్లలకు వాటర్ బాటిల్స్ దాదాపు 50000 వేల రూపాయల విలువగల మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈవో దేశిరెడ్డి దాత చల్లారం రమ్య-సుధాకర్ రెడ్డి పాల్గొని మెటీరియల్ ప్రారంభించి అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలు చదువుకోవడం జరుగుతుంది సరైన సదుపాయాలు లేకపోవడం వాళ్ళ ఇబ్బంది దృష్ట్యా మా అమ్మ బలవ్వ జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాల కి ఈ సహకారం అందించడం జరిగిందని రాబోయే రోజుల్లో ఈ పాఠశాలకు ఏ అవసరం ఉన్న నా వంతు సహకారం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశాంత్ కుమార్ ఉపాధ్యాయ బృందం ఎస్ఎంసి చైర్మన్ మాజీ సర్పంచ్ నర్సింలు రెడ్డి సంఘ అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ని సందర్శించిన హార్టికల్చర్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్





**నంగునూరు ప్రజాజ్యోతి:**

నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ని బుధవారం రోజు రాష్ట్ర హార్టికల్చర్ డైరెక్టర్ షేక్ యాసమీన్ భాష, సిద్దిపేట్ జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించి మాట్లాడుతూ ఫ్యాక్టరీ పనుల పురోగతి పైన, అదేవిధంగా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు రైతుల తెచ్చిన ఆయిల్ ఫామ్ క్రాప్ ను పరిశీలించడం జరిగింది అదేవిధంగా ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ పరంగా రైతులకు రావాల్సిన సబ్సిడీలు, అని సబ్సిడీలు సకాలంలో అందిస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల అధికారులు ఎమ్మార్వో సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప అధికారులు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పదవులు ఎన్నిక

**చిన్నకోడూర్ ,డిసెంబర్ 4 ప్రజా (జ్యోతి ప్రజా):**



మండల పరిధి చేర్లఅంకిరెడ్డి పల్లి, రామునిపట్ల, గ్రామాలకు చెందిన నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్, సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వాసరి మల్లేశం, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వాసవి అజయ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉండి మాకు పదవులు బాధ్యతలు అప్పచెప్పినందుకు. రాష్ట్ర, జిల్లా మా తోటి నాయకులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## పొలంలో పొంచి ఉన్న ప్రమాదం

**-ఒరిగిన విద్యుత్ స్తంభాలు ఆందోళనలో రైతులు**



**కోహెడ, డిసెంబర్ 04(ప్రజా జ్యోతి)**

గత కొద్ది రోజులుగా.. వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభాలు ఒరిగి ఉండడంతో.., విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయి. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపట్టాలని, కోహెడ గ్రామానికి చెందిన జనగాం యాదగిరి సంబంధత అధికారులు కోరుతున్నారు. తన పొలంలో తీగల కింద ఎదైనా పనులు చేసుకోవాలంటే ఎప్పుడు ఏం జరుగుతుందో...! తెలియని పరిస్థితి ఎదురవుతుంది. ప్రమాదం పొంచి ఉందని, సంబంధత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. ఈ నేపథ్యంలో, విద్యుత్ అధికారి శ్రీనివాస్ (లైన్మెన్) ని చరవాణిలో సంప్రదించగా.., వీలైనంత తొందరగా సమస్య ఉన్నచోట మరమ్మతులు చేపడతామని, "ప్రజా జ్యోతి" న్యూస్ కి వివరించారు.

## ఫుడ్ ఇన్స్పెక్టర్ వివరణ కోసం




**మెదక్ జిల్లా**

ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారికి పలుమార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడం శోచనీయం. ఇది ఇలా ఉంటే ఫుడ్ సేఫ్టీ అధికారి ఉద్యోగం చేస్తున్నాడా లేక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారుల టిఫిన్ బాక్సులు మోస్తున్నాడా ఇలాగైతే. పలు అనుమానాలు దారితీస్తున్నాయి నెల నెలకు దాబా హోటల్ యజమానుల నుంచి బ్యాంకు అకౌంట్ కు తన వంతు వాటా అందుతుందని పలువురు విమర్శిస్తున్నారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ కోరుతూ మంత్రి పొంగులేటికీ జేఏసీ వినతి

**చేర్యాల ప్రజాజ్యోతి :**



చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ బుధవారం జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జేఏసీ నాయకులు వినతి పత్రం అందజేశారు. చేర్యాల ఔనత్యాన్ని గత రాజకీయ భౌగోళిక సామాజిక ఉద్యమ చరిత్ర గురించి చెప్పారు. నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు మొదలుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేర్యాల ప్రాంతానికి ఉన్నటువంటి భౌగోళిక పరిస్థితులతో పాటు 2009 డిలిమిటేషన్ లో నియోజకవర్గాన్ని రద్దు చేయడంతో పాటు 2016లో నూతన జిల్లాల ఏర్పడుతూ చేర్యాల ప్రాంతానికి జరిగిన భారీ రాజకీయ భౌగోళిక ఆర్థిక నష్టాలను పూర్తిగా వివరించారు. ఈప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలలో ఏ రకంగా నష్టం జరిగిందని జరిగిన పరిస్థితులను వివరంగా చెప్పారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి పది రోజుల్లో సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన మంత్రికి జేఏసీ తరపున హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. జేఏసీ చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్,పుర్మ ఆగంరెడ్డి, గిరి కొండల్ రెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, బుట్టి భిక్షపతి, సనవాల ప్రసాద్, పాకాల ఇసాక్, నల్లనాగుల వెంకటా చారి, కామిడి జీవన్ రెడ్డి, మెరుగు కృష్ణ, మెరుగు శ్రీనివాస్, కొమ్ము నర్సింగరావు, చెరుకు రమణా రెడ్డి, రామడుగు బాల్ రాజు, సుందరగిరి భాస్కర్, ముంజే మల్లేశం, జక్కిరెడ్డి సుదర్శన్, ఆడెపు నరేందర్, కొమ్ము రవి, మేక మల్లేశం, కోల సాయిలు, సనాది భాస్కర్, దాసరి శ్రీకాంత్, పిల్లి చంద్రం, అందె నాని బాబు, చేటుకూరి కమలాకర్, గద్దల మహేందర్, బందీగ రాకేష్ కృష్ణ, ముస్తాల యాదగిరి, చెవిటి లింగం, ఈరి భూమయ్య, జంగిలి యదగిరి, రామగళ్ల నరేష్, కొండపాక భిక్షపతి, బైరగోని భాను గౌడ్, శెవల్ల రాజయ్య, గూడెపు మహేష్, ఆరే సాయిలు, వజ్రోజు శంకరాచారి, శ్రీనివాస్ నాయక్, మెడిచెల్మి రాకేష్, కొల్పుల రాజేష్, ఎండి. కలిం, ఏదుల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో సంపూర్ణ అభివృద్ధి


**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



విద్య అంటే చదువు మాత్రమే కాదని చదువుతో పాటు క్రీడలు, నైతిక విలువలు కూడా ఉంటాయని, వాటితోనే విద్యార్థి సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక కలెక్టరేట్ లో విద్యాశాఖ కార్యాలయంలో బాక్సింగ్ లో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న విద్యాధికారి కొండపాక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు వరంగల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికై రజత పథకాన్ని సాధించడంతోపాటు, జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులు అశ్విని, అఖిల, గౌతమి లతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్, రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాకు రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చారని, అదేవిధంగా జాతీయ స్థాయిలో పేరు తేవాలని అన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, దాని ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవాడతాయని అన్నారు. క్రీడలు విద్యార్థుల ఏకాగ్రతను పెంపొందించడం ద్వారా చదువులో ముందు ఉండడానికి దోహద పడతాయని అన్నారు. సిద్దిపేట జిల్లాలో క్రీడల అభివృద్ధికి విద్యాశాఖ ఎస్ జి ఎఫ్ ద్వారా గత నెలరోజులుగా అనేక క్రీడలలో పోటీలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా బాక్సింగ్ పోటీలో జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్ మాట్లాడుతూ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని, తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలను నిర్వహిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. సిద్దిపేట జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో బాక్సింగ్ పట్టణ ప్రాంతాలకు చెందిన క్రీడగా ఉండేదని, తాము గ్రామీణ ప్రాంతాలలో కూడా బాక్సింగ్ విస్తరించడానికి అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను, రవీందర్ రెడ్డిని ఆయన అభినందించారు. సిద్దిపేట జిల్లా విద్యశాఖ అడిషనల్ డైరెక్టర్ (అదనపు సంచాలకుల) వెంకటేశ్వర్ రెడ్డి, సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఎస్ఓ రామస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు రఘువర్ధన్ రెడ్డి, హారతి, రామస్వామి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, బాలమల్లయ్య, సత్య లక్ష్మి, శ్రీలత ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను అభినందించారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

**-నిరాధారాలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్న రేవంత్ రెడ్డి!**
**-తప్పుడు ఆరోపణలు మనుకోకుంటే చక్రందర్ గౌడికి తగిన శాస్తి తప్పదు!**
**-బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కామిని శ్రీనివాస్**



**చిన్నకోడూర్, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):**


తప్పుడు ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టి మాజీ మంత్రి హరీష్ రావు జైల్లో పెట్టాలని.చూస్తే రేవంత్ రెడ్డికి చక్రధర్ గౌడ్ కి తగిన శాస్తిజరగకతప్పదని అన్నారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కామిని శ్రీనివాస్ మాట్లాడుతూ పూటకో పార్టీ మారి పేటకు వేషాలు వేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి .ఏమీ కానీ చక్రధర్ గౌడ్ లు నికార్సైన ప్రజల మనసు చూరగొన్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు .పైన కావాలని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజల్లో చులకన చేయాలని చూడడం ఆకాశం పైన ఉమ్మి వేయడమే.ప్రజా పాలన చేతకాక ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ముఖ్యమంత్రిని ఎప్పటికప్పుడు అటు ప్రజల పక్షాన ఇటు రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పైన అనవసర ఆరోపణలు చేసి నోరు మూయాలను చూస్తే బంతిని నేలకేసి కొట్టినట్లేనని వాళ్లు అన్నారు. చక్రధర్ గౌడ్ వికలి చేతలు మానుకోకుంటే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు ఇకనైనా రేవంత్ రెడ్డి విమర్శలు మానుకొని ఇచ్చిన హామీలను నెరవేరిస్తే బాగుంటుందని అదేవిధంగా రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలని రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ,పిఏసిఎసి చైర్మన్ ములకల కనకరాజు, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రైతాంగానికి సాగు నీరు అందించాలి

**– జిల్లా రైతుల పక్షాన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి లేఖ వ్రాసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట ప్రజాజ్యోతి:

జిల్లా రైతుల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ వ్రాసారు ఈ సందర్బంగా స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఉమ్మడి జిల్లాలో సాగు, త్రాగు నీటి కి నోచుకోలేదని. తెలంగాణ వచ్చాక కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా ఉమ్మడి జిల్లాలో అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ ల నిర్మాణాలను చేపట్టారని పేర్కొన్నారు. ఈ రిజర్వాయర్ ల ద్వారా వరుసగా గత మూడు సంవత్సరాలు జిల్లాలోని రైతుంగానికి గోదావరి జలాలు అందించామని చెప్పారు . కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన నాలుగు ప్రాజెక్టు ల ద్వారా నాలుగు జిల్లాలు సిద్దిపేట, మెదక్, యాదాద్రి, జనగామ లకు సాగు, త్రాగు నీరు అందించామని లేఖ లో పేర్కొన్నారు.. గత సంవత్సరం యాసంగి పంటకు కాళేశ్వరం జలాలతో నాలుగు ప్రాజెక్టు ల ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగ కలిపి 3 లక్షల ఎకరాల పంట పండిందని గుర్తు చేస్తున్నానని జిల్లాలోని ప్రాజెక్టు లు మల్లన్న సాగర్ లో ప్రస్తుతం 19.03 టి ఎం సి లు కొండ పోచమ్మ సాగర్ లో 9.5 టి ఎం సి లు, రంగనాయక సాగర్ లో 2.57 టి ఎం సీలు, అన్నపూర్ణ 3.21లు నీళ్లు అందుబాటులో ఉన్నాయని . ఈ సంవత్సరం కూడ యధావిధిగా సాగు నీరు అందించడానికి నీటి ప్రణాళిక కమిటీ ని ఆదేశించగలరని మంత్రి ని కోరారు.ప్రస్తుతం మిడ్ మానేరు లో 27 టి ఎం సీలు నీళ్లు అందుబాటులో ఉన్నాయని మిడ్ మానేరు నుండి మరిన్ని అవసరమైన నీటిని ఈ రిజర్వాయర్ లకు లిఫ్ట్ చేసి పూర్తి స్థాయి లో సాగు నీరు ను అందించాలని కోరుతున్నాను.



ఇప్పటికే యాసంగికి రైతులు సమయత్తం అయిన నేపథ్యం లో ప్రభుత్వం తరుపున నీటి విడుదల కై భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అదేవిదంగా గతం లో మాదిరిగా ఈ ప్రాజెక్టు ల ద్వారా చెరువు లు, కుంటలు చెక్ డ్యామ్ లతో భూగర్భ జలాలు పెరిగాయి. ఈ సంవత్సరం కూడా చెరువు లకు, కుంటలకు,చెక్ డ్యామ్ లకు కాలువల ద్వారా నీటిని విడుదల చేసి పంటలకు నీరు అందించి రైతులకు మేలు చేకూర్చాలని కొరారు.ఈ సందర్బంగా నీటి విడుదల పై ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ప్రభుత్వం తరుపున ఉమ్మడి జిల్లా రైతాంగానికి భరోసానివ్వాలని జిల్లా రైతుల పక్షాన విజ్ఞప్తి చేసారు.

# కల్తీకల్లు ఖల్నాయక్ ఎవరు వందలాది కుటుంబాలు రోడ్డుపాలు

**-18 నుంచి 30 సంవత్సరాల మధ్య యువకులు కల్లుకు దాసోహం**

**-మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు.**

దౌల్తాబాద్ /రాయపోల్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి

ఉమ్మడి దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా కల్తీకల్లు దందా జోరుగా నడుస్తుంది. కల్తీ కల్లు తయారీ విచ్చల విడిగా సాగడంతో ఎంతోమంది కాపురాలు రోడ్డున పడుతున్నాయి. కల్తీ కల్లు తాగిన వారు ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటూ ఉండగా కల్లు తయారీదారులు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు.డైజీ ఫామ్, ఆల్ఫోజోలాం వంటి మత్తు పదార్థాలు కలిపి కల్తీ కల్లును తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కల్తీ కల్లుపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. అది కాకుండా ఎక్సైజ్ అధికారులు ఎవరు ఫిర్యాదు చేస్తే ఫిర్యాదుదారుల పేర్లు సదరు కల్లు దుకాణాల యజమానులకు చెప్తున్నారు. దానివల్ల ఫిర్యాదు చేయడానికి కూడా ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు.ఇలాంటి పరిస్థితులలో కల్లు తయారీదారులు రెచ్చిపోయి యదేచ్ఛగా మరీ కల్తీ కల్లును తయారు చేస్తున్నారు. ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలో కల్తీ కల్లు యధేచ్చగా తయారవుతోంది. ప్రతిరోజు కొన్ని వేల లీటర్ల కల్తీ కల్లు తయారై జనం మధ్యకు వెళ్తోంది.మత్తు పదార్థాలను కలిపి కల్లు తయారు చేస్తున్నారు. ఉమ్మడి మండల వ్యాప్తంగా 30 నుంచి 40 వరకు కల్లు డిపోలు ఉన్నాయని విశ్వసనీయ సమాచారం.ఈ డిపోల నుంచి నిత్యం



వేలాది సీసాల కల్తీ కల్లు జనం మధ్యకు వెళ్తోంది. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప మిగతా సమయంలో ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదని విమర్శలు ఉన్నయి. ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలో పెద్దగా తాటి, ఈత చెట్లు లేవు. కానీ ఇంత కల్లు ఎక్కడి నుంచి వస్తోంది అన్నది మాత్రం కొంచెం సందేహించాల్సిందే. గ్రామాలలో వ్యవసాయం కూలి పనులు చేసుకునే సామాన్య ప్రజలు కల్లు తాగడం సర్వసాధారణం.అదే అదునుగా భావించి కొంతమంది కల్లు వ్యాపారులు అక్రమ దనార్జనకు ఆశపడి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి కల్తీకల్లు వ్యాపారం కొనసాగకుండా స్వచ్ఛమైన కల్లును ప్రజలకు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

# ఫారెస్ట్ పార్కు అభివృద్ధికి కృషి చేస్తా

**-అడవి సంరక్షణ అందరి బాధ్యత తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూర్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి :



ఫారెస్ట్ అభివృద్ధి కోసం అటవి శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తాండూరు ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎడాది కాలం పూర్తి కావడంతో ప్రజా పాలన దినోత్సవాన్ని తాండూరు మండలం అంతారం అటవీ ప్రాంతంలో తాండూరు ఫారెస్ట్ రేంజర్ శ్రీదేవి సరస్వతి నేతృత్వంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 110 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్కు అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా అడవులను సంరక్షించే బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు జగదేవపూర్ పోలీసుల దాడి

**-01,04, 833/- రూపాయలు స్వాధీనం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)

జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, జగదేవపూర్ పోలీసులు వెళ్లి రైడ్ చేయగా 08 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1,04,833/- వేల రూపాయలు, 09 మొబైల్ ఫోన్లు, 1 మోటార్ సైకిల్, 2 కార్లు స్వాధీనం చేసుకున్నారు, జగదేవపూర్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు

1 భీమ్ యెల్లం తండ్రి మల్లయ్య, గ్రామం రిమ్మనగూడ.2 సామల కుమార్ తండ్రి రాములు,గ్రామం మునిగడప.3 కర్రే రాము తండ్రి నర్సింలు, గ్రామం రాంపూర్ మండలం చేగుంట.4 వట్టిపల్లి శ్రీనివాస్ తండ్రి లక్ష్మణ్, నివాసం జోగిపేట్.5 చిత్తరాల యాదగిరి తండ్రి పెంటయ్య, నివాసం జోగిపేట్.6 కొంపల్లి నర్సింలు తండ్రి హనుమయ్య,నివాసం జోగిపేట.7 విరపట్నం స్వామి తండ్రి జోగయ్య, నివాసం గొల్లపల్లి.8 జెపల్ల రాములు తండ్రి రాజయ్య, నివాసం రిమ్మనగూడ, పారిపోయిన వారి వివరాలు.9 మధు, నివాసం మల్లారం.10 ప్రవీణ్ .11 పోచయ్య నివాసం మల్లారం

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, గజ్వేల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ఘనంగా శివసేన రెడ్డి జన్మదిన వేడుకలు

నాగర్ కర్నూల్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో యూత్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దానం బాలరాజు పాల్గొని కేక్ కట్ చేసి శాలువా కప్పి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఏడాది కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ సిలెండర్ ను పేదలకు ఎంతో ఉపయోగం పడుతుందన్నారు. ఎన్నికల్లో చెప్పిన మేనిఫెస్టో ప్రకారం అన్ని పథకాలు రాబోయే నాలుగు ఏళ్లలో అమలు పరచి ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందించి త్వరలో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో పని చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యం అయిందని నాగర్ కర్నూలు జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దానం బాల్రాజ్ పేర్కొన్నారు. ఒక్క సంవత్సరంలోనే 56 వేల పై చిలుకు ఉద్యోగాలను యువతకు ఇచ్చిన ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన కొనియాడారు. దేశంలోనే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.